విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, మంగళవారం 16, సెప్టెంబరు 2025

యూరియాను రైతులకు తగినంత సరఫరా చేయాలి

ఏపీరైతు సంఘం అధ్యక్షులు చిన్నప్ప యాదవ్

విశాలాంధ్ర-శింగనమల : యూరియాను తగినంత అందించాలని, ప్రత్యామ్నాయ విత్తనాలు రైతు సేవా కేంద్రాల ద్వారా మాత్రమే సరఫరా చేయాలని కోరుతూ సిపిఐ మండల కార్యదర్శి మధుయాదవ్ అధ్యక్షతన సోమవారం మండల కేంద్రంలోని తాహసిల్దార్ కార్యాలయం రైతులకు ధర్నా నిర్వహించారు. ముఖ్య అతిథులు ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు చిన్నప్ప యాదవ్ మాట్లాడుతూ, రైతాంగానికి సకాలంలో ఎరువులు అందించకపోవడంతో పంట దిగుబడులు తగ్గుతాయని, తద్వారా రైతులు పూర్తిగా నష్టపోతున్నారన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా వైఫలమయ్యారన్నారు. ప్రతిపక్షంలో ఉన్నపుడు రైతే రాజు,రైతు లేనిదే రాజ్యం లేదని ప్రగల్భాలు పలికి అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలు బురదలో తొక్కుతున్నారన్నారు. ప్రభుత్వ విధానాలతో రైతులు ప్రతి సంవత్సరం అప్పులపాలై కోలుకోలేక ఆత్మస్థైర్యం దెబ్బతిని ఆత్మహత్యలు చేసుకుంటున్నారని అగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతు సమస్యలపై దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. జిల్లాలోని ప్రతి రైతుకు ప్రత్యామ్నాయ పంటలకు నాణ్యమైన విత్తనాలు రైతు సేవా కేంద్రాల ద్వారా ఉచితంగా అందించి జిల్లాకు తగినంత యూరియా రైతులకు అందు బాటులో ఉంచాలని, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం గృహాలకు వ్యవసాయ విద్యుత్ మోటార్లకు, స్మార్ట్ మీటర్లు బిగించే పక్రియను తక్షణం రద్దు చేయాలన్నారు. హెచ్ఎల్సి, హంద్రీనివాద్వారా పూర్తీ స్థాయిలో నీటీని విడుదల చేసి చివరి అయకట్టు వరకు పంటలు పండే వరకు నీటిని విడుదల చేసి మెళుకవలు పాటించి రైతులను అదుకోవాలని, రైతు రుణ విమోచన చట్టం తెచ్చి,రైతుల రుణాలన్నింటిని ఒకే దఫా మాఫీ చేయాలని, పాడిపశువులకు రుణాలిచ్చి పాల మద్దతు ధరకల్పించాలన్నారు. రైతులకు కౌలు రైతుల తరపున బీమా ప్రీమియం ప్రభుత్వాలు చెల్లించాలని, 50 సంవత్సరాలు నిండిన ప్రతి రైతులకు రూ.10 వేలు పెన్షన్ అందించాలని, నకిలీ విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు అమ్మే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి మధుయాదవ్, సిపిఐ మండల సహాయ కార్యదర్శులుచేనేత మధు, చికెన్ బాషా, రైతు సంఘం మండల అధ్యక్షులు బయన్న, రైతుసంఘం నాయకులు, వెంకటరెడ్డి, నారప్ప, రామసుబ్బారెడ్డి, అజయ్, తాతయ్య, చిరంజవి, నాగప్ప, రామక్రిష్ణ, అంజనప్ప, రైతులు నాయకులు పాల్గొన్నారు.

షరతులు లేకుండా వాహనమిత్ర మంజూరు చేయాలి

ఏఐటీయూసీ డిమాండు

విశాలాంధ్ర-అనంతపురం టౌన్: ఆటో కార్మికులకు ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి షరతులు లేకుండా వాహన మిత్ర మంజూరు చేయాలని ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు రాజేష్ గౌడ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండు చేశారు. ఆటో డ్రైవర్స్, వర్కర్స్ యూనియన్ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా సోమవారం అనంతపురము అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా రాజేష్ గౌడ్ మాట్లాడుతూ దసరా పండుగకు ఆటో కార్మికులకు వాహన మిత్ర పథకంలో రూ. 15 వేలు ఇస్తున్నామని రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటించడం ఏఐటియుసిగా స్వాగతిస్తున్నామన్నారు. కార్మికులు ఎంతో ఆశ పెట్టుకోవడం సమంజసమేనని తీరా ఇచ్చే సమయంలో లేని పోని షరతులు పెట్టి కార్మికులను నిరాశకు గురి చేస్తే ఏఐటియుసి ఆటో కార్మికుల తరుపున ఉద్యమించాల్సి వస్తుందని రాజేష్ గౌడ్ హెచ్చరించారు. ఏన్డీఏ కూటమి ఎన్నికల హామీల్లో భాగంగా మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని అమలు చేసి నెల పూర్తయింది, కానీ ఈ పథకం వలన ఉపాధి కోల్పోయిన ఆటో కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో కాలయాపన చేసిందన్నారు. కార్మికులకు ఇబ్బంది పెట్టే జి.ఓ నెం. 21,31లను రద్దు చేయాలని డిమాండు చేశారు. అదేవిధంగా ఆర్టిసిలో ఖాళీగా ఉన్న పోస్టులు ఆటో కార్మికులతో భర్తీ చేయాలన్నారు, ఈ కార్యక్రమంలో నగర ఎఐటియుసి ప్రధాన కార్యదర్శి కృష్ణుడు, అనంతపురము ఆటో డ్రైవర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు రాజు,జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి కృష్ణానాయక్,నాయకులు నరసింహులు,ముత్యాలు, నారాయణస్వామి, వెంకటేష్ నాయక్, నల్లప్ప, నాగరాజు, శివా ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

కాలనీల్లో రోడ్లు, డ్రైనేజిల సమస్యలు పరిష్కరించాలి

పంచాయతీ కార్యదర్శికి వినతిని అందజేసిన సీపీఐ నాయకులు

విశాలాంధ్ర-అనంతపురం రూరల్: అనంతపురం మండలం అక్కంపల్లి గ్రామ పంచాయతీలోని కాలనీల్లో రోడ్లు, డ్రైనేజీలు సరిగాలేక ప్రజలు చాలా ఇబ్బందులకు ఎదుర్కొంటు న్నారని వారి సమస్యలు పరిష్కరించాలని భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) రాప్తాడు నియోజకవర్గ కార్యదర్శి ఎం. రమేష్ కోరారు. సోమవారం అనంతపురం రూరల్ సీపీఐ మండల సమితి ఆధ్వర్యంలో అక్కంపల్లి పంచాయతీ కార్యదర్శి మహమ్మద్ రఫీకి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ కార్యదర్శి ఎం రమేష్ మాట్లాడుతూ...అక్కంపల్లి పంచాయతీలోని ఎస్ ఆర్ కాలనీ ధర్మ బిక్షం కాలనీ అంబేద్కర్ కాలనీ వైయస్సార్ కాలనీ సదాశివం కాలనీలలో రోడ్లు డ్రైనేజీలు విద్యుత్ దీపాలు చాలా అధ్వానంగా ఉన్నాయన్నారు.

ముఖ్యంగా ఎస్ఆర్ కాలనీలో రోడ్లకు ఇరువైపులా ఉన్న వాళ్లు రోడ్డును ఆక్రమించుకొన్నా రన్నారు.కాలనీల్లో డ్రైనేజీ వాటర్ వెళ్లకపోవడం, మురుగునీరు కూడా చేరడం వలన దోమల బెడద ఎక్కువ కావడంతో తీవ్రంగా జ్వరాలు రావడం వలన ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. అదేవిధంగా వీరి దీపాలు చాలావరకు వెలగడం లేదన్నారు. వైయస్సార్ కాలనీ, అంబేద్కర్ కాలనీ రోడ్డు చాలా అధ్వానంగా ఉండడం వలన వాహన దారులు చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. కాలనీకి పోవడానికి కల్వర్టు ఏర్పాటు చేయాలని అన్నారు. పై కాలనీలలో సమస్యలు వెంటనే తీర్చాలని లేనిపక్షంలో పంచాయతీలోని ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున మండల కార్యాలయం దగ్గర దశల వారి కార్యక్రమాలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అనంతపురం మండల కార్యదర్శి జి.నరేష్, సహాయ కార్యదర్శి జి. దుర్గా ప్రసాద్, నియోజకవర్గ నాయకులు శ్రీకాంత్, ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య రాప్తాడు నియోజకవర్గ కార్యదర్శి జి.శారద, మండల నాయకులు కే.నారాయణ స్వామి, గోవిందు, అక్కులన్న, గంగ నాయక్, జీవీ వెంకటేశులు, కుళ్లాయప్ప, హనుమంతు నాయక్, పవిత్ర, అనసూయమ్మ, అనురాధ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా పోలీస్ పీజీఆర్ఎస్‌కు 121 పిటీషన్లు..

విశాలాంధ్ర-అనంతపురం టౌన్: జాప్యం లేకుండా చట్ట పరిధిలోని సమస్యలు పరిష్కారం చూపాలని ఎస్పీ జగదీష్ జిల్లాలోని అధికారులను కోరారు. జిల్లా పోలీసు కాన్ఫరెన్స్ హాలులో సోమవారం) ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎస్పీ ప్రజల సమస్యలను నేరుగా విని, జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఫిర్యాదుదారుల అర్జీలను స్వీకరించారు. కుటుంబ కలహాలు, అత్తారింటి వేధింపులు, రస్తా తగాదాలు, తదితర సమస్యలపై ఫిర్యాదులు అందాయి. ఎస్పీ ఫిర్యాదులపై సంబంధిత పోలీసు అధికారులతో జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడి, చట్టపరిదిలో "సత్వర న్యాయం అందించాలని.. నివేదికలను జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయానికి పంపాలని సూచించారు. డీసీఆర్బీ సి.ఐ హరినాథ్ పీజీఆర్ఎస్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

కేంద్రం దిగొచ్చేదాకా ఉద్యమం

విశాలాంధ్ర-శెట్టూరు : రాయలసీమలో పేదల కోసం ఐదు దశాబ్దాలుగా ఎన్నో సేవా కార్యక్రమాలు చేసిన ఆర్డిటి సంస్థకు ఎఫ్ సిఆర్ఏ రెన్యువల్ చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామని ఆడిటి పూర్వ విద్యార్థులు ఎమ్మెన్ హనుమంత రాయుడు, టైలర్ వన్నూరుస్వామి, లింగప్ప అన్నారు. ఎస్సీ ఎస్టీ జేఏసీ ఆధ్వర్యంలో అనంతపురంలో సేవ్ ఆర్డిటి నినాదంతో చేపడుతున్న ధర్నా కార్యక్రమానికి శెట్టూరు మండల వ్యాప్తంగా వందలాది మంది స్వచ్ఛందంగా తరలి వెళ్తున్నామని తెలియజేశారు. ముందుగా ఫాదర్ విగ్రహానికి పూలమాలు నివాళులు అర్పించారు. అనంతరం జేఏస్ నాయకులు మాట్లాడుతూ ఆర్డిటి పరిరక్షణ కోసం కృషి చేయాలని కోరారు మహా ధర్నాలో పెద్ద పాల్గొని విజయవంతం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు కార్యక్రమంలో వీరాంజనేయులు మాజీ సర్పంచ్ బాబురావు, గౌరయ్య, ఉపాధ్యాయులు వన్నూరు స్వామి, చిరంజీవి, క్రిష్టప్ప పాల్గొన్నారు.

జిల్లాకు కొత్తగా 6.57 లక్షల స్మార్ట్ రైస్ కార్డులు

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం: జిల్లాకు కొత్తగా 6,57,248 క్యూఆర్ కోడ్ ఆధారిత స్మార్ట్ రైస్ కార్డులు ప్రభుత్వం నుంచి సరఫరా చేయడం జరిగిందని జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ తెలిపారు. సోమవారం అనంతపురంలోని అశోక్‌నగంలో సచివాలయ ఉద్యోగుల ద్వారా కార్డుదారుల ఇంటి వద్దనే వారికి సంబంధించిన క్యూఆర్ కోడ్ ఆధారిత స్మార్ట్ రైస్ కార్డులను జాయింట్ కలెక్టర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్యూఆర్ కోడ్ ఆధారిత స్మార్ట్ రైస్ కార్డుల పంపిణీ జిల్లాలోని అన్ని మండలాల్లో సోమవారం ప్రారంభమైం దన్నారు. స్మార్ట్ రైస్ కార్డులను గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల ద్వారా కార్డుదారుల ఇంటి వద్దనే పంపిణీ చేయడం జరుగుతుం దన్నారు. ఎటువంటి ఇబ్బందులు లేకుండా స్మార్ట్ రైస్ కార్డులను పంపిణీ చేయాలని అర్బన్ తహసీల్దార్, సివిల్ సప్లై డిప్యూటీ తహసిల్దార్లను ఆదేశించారు. కార్యక్రమంలో డీఎస్ఓ వెంకటేశ్వర్లు, అర్బన్ తహసీల్దార్ హరికుమార్, సివిల్ సప్లై డిప్యూటీ తహసిల్దార్ భాష పాల్గొన్నారు.

గిరిజన ఉద్యమకారుడు వైయల్ రామాంజనేయులు

సీపీఐ పుట్లూరు మండల కార్యదర్శి పెద్దయ్య

విశాలాంధ్ర-శింగనమల: సీపీఐ అనుబంధ సంఘం గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన వైఎల్, రామాంజనేయులుని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు డి,పెద్దయ్య, తాడిపత్రి పట్టణ సీపీఐ కార్యదర్శి చిరంజీవి యాదవ్, ఆధ్వర్యంలో జిల్లా సీపీఐ కార్యాలయంలో పుష్పగుచ్ఛాలతో, శాలువాలతో, పూలమాల లతో, ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పెద్దయ్య తాడిపత్రి పట్టణ సీపీఐ కార్యదర్శి చిరంజీవి యాదవ్‌లు మాట్లాడుతూ వైఎల్ రామాంజనేయులు నిరంతరం గిరిజనుల సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం నిరంతరం శ్రమించాడన్నారు. అంచలంచలుగా ఎదుగుతూ జాతీయ స్థాయికి ఎదిగి గిరిజనుల సమస్యలపై ఉద్యమించారన్నారు. కార్యక్రమంలో దళిత హక్కుల పోరాట సమితి జిల్లా నాయకులు ప్రభాకర్, తాడిపత్రి పట్టణ సహాయ కార్యదర్శి, శ్రీరాములు, నాగేంద్ర చేతి వృత్తి సంఘం పుట్లూరు మండల అధ్యక్షులు, ఓబుళపతి, శివారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల హింసతోనే వ్యక్తి మృతి

మృతదేహంతో బంధువుల ఆందోళన

విశాలాంధ్ర-శింగనమల: మండల పరిధిలోని నాగలగుడ్డం తాండ గ్రామంలో ఆదివారం సాయం కాలం పేకాట ఆడుతున్నాడన్న నెపంతో రామకృష్ణ నాయక్‌ని పోలీసులు కొట్టి భయభ్రాంతులకు గురి చేయడం తో సోమవారం శింగనమల ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయాడని, అతనికి భార్య (బాలింత) కుమారుడు ఇద్దరు కుమార్తెలు ముగ్గురు చిన్న పిల్లలను ఎవరు చూసుకుంటారని కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. శింగనమల ప్రభుత్వ ఆసుపత్రి నుండి పోలీస్ స్టేషన్ వరకు ట్రక్చర్ మీద మృతదేహాన్ని తీసుకొని వచ్చి పోలీస్‌స్టేషన్ ముందు మృతదేహంతో ధర్నా నిర్వహించారు, పోలీసుల కర్కశత్వానికి బలైన రామకృష్ణ నాయక్ కుటుంబాన్ని తక్షణమే ఆదుకోవాలని, 50 లక్షల ఎక్స్రేషియా ప్రకటించాలని, భార్యకు ప్రభుత్వం ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. మధ్యలో పెద్దలు కలగజేసుకొని రూ.4 లక్షలు కుటుంబానికి అందించేటట్లు, అంగన్వాడీ ఆయాను భార్యకు ఇప్పించేటట్లు ఒప్పందం కుదుర్చారని, రామకృష్ణనాయక్ విలువ ఇంతేనా అని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు.

సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కౌలుట్లయ్య వివరణ.. నాగలగుడ్డం తాండాలో పేకాట స్థావరంపై ఆదివారం సాయంత్రం దాడులు చేసి నలుగురిని పట్టుకున్న మాట వాస్తవమేనని, ఆదివారం చీకటి పడడంతో సోమవారం ఉదయం స్టేషన్ వద్ద హాజరు కావాలని, నలుగురికి చెప్పి పోలీసులు వెనక్కి వచ్చారన్నారు. సోమవారం తామంతా కలెక్టరేట్ వద్ద ఆర్డిటి సంస్థను బతికించాలని ప్రజలు ధర్నా చేస్తుంటే తనతో సహా పోలీసులంతా అక్కడే బందోబస్తుల్లో విధుల్లో ఉన్నారన్నారు. అయితే సదరు వ్యక్తిని పోలీసులు ఎక్కడా బెదిరింపులకు గురిచేయలేదని తెలిపారు. గుండెపోటుతో మరణించారని శింగనమల ప్రభుత్వ డాక్టర్లు తెలిపారని అతని మరణంలో మాకేమీ సంబంధం లేదన్నారు.

భావితరాలకు మార్గదర్శకుడు మోక్షగుండం విశ్వేశ్వరయ్య

వీసీ సుదర్శన్ రావు

విశాలాంధ్ర-జేఎన్టియుఏ: దేశ భావితరాలకు, యువ ఇంజనీర్లకు మార్గదర్శకుడు.. మోక్షగుండం విశ్వేశ్వరయ్య అని వీసీ హెచ్. సుదర్శన్ రావు పేర్కొన్నారు. సోమవారం ఇంజనీర్స్ డే ను పురస్కరించుకుని అనంతపురం ఇంజనీరింగ్ కళాశాల ఆవరణలో మోక్షగుండం విశ్వేశ్వరయ్య విగ్రహానికి వీసీ రిజిస్ట్రార్ ఎస్.కృష్ణయ్య, ప్రిన్సిపల్ ఆచార్య పి.చెన్నారెడ్డి, డైరెక్టర్లు భానుమూర్తి, సత్యనారాయణ, ప్రశాంతి, ఈశ్వర్ రెడ్డి, నాగ ప్రసాద్ నాయుడు పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వీసీ మాట్లాడుతూ.. భారతదేశంలో అనేక నదులపై ఆనకట్టలు, వంతెనలు కట్టి నీటిపారుదల, త్రాగునీరు పథకాలతో జల వనరుల సద్వినియోగానికి రూపకల్పన చేసిన మహనీయుడు అని కొనియాడారు. ఆయన స్ఫూర్తితో యువ ఇంజనీర్లు సమాజ అభ్యున్నతి తోడ్పాటు అందించేలా తమ మేధస్సును అందించాలన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు. విద్యార్థుల ఆలోచన మేధస్సు.. సాంకేతిక పురోగతికి, ఉపాధి కల్పన, సమాజంలో ఉన్న రుగ్మతలను గృతులను తొలగించేందుకు నిరంతర శ్రామికుడిగా పనిచేస్తున్నారన్నారు. రిజిస్ట్రార్ మాట్లాడుతూ.. కృష్ణ రాజ సాగర్ ఆనకట్ట, దానికి ఆనుకొని వున్న బృందావన ఉద్యానవనం, భద్రావతి ఇనుము, ఉక్కు కర్మాగారం, మైసూర్ చందనపునూనె కర్మాగారం, బ్యాంక్ ఆఫ్ మైసూరు స్థాపనలో విశ్వేశ్వరయ్య సేవలు అమూల్య మైనవి అన్నారు. డైరెక్టర్లు, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

కూతలేరు వంక అక్రమాలకు అడ్డుకటు వేయండి

విశాలాంధ్ర - నార్పల : మండల కేంద్రాల్లోని కుతలేరు వంక ఆక్రమణలకు గురవుతున్నా అధికారులు పట్టించుకోలేదనిస్పందన ఫిర్యాదుల మేరకు సోమవారం బాలనాగి లక్ష్మీ నారాయణ అనే స్థానికుడు డిప్యూటీ తాహసిల్దార్ ప్రకాష్ రావుకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూతలేరు బ్రిడ్జికి ఇరుపక్కల వున్న ప్రభుత్వ స్థలాలను కొందరు దురాక్రమణ దారులు ఆక్రమించుకొని ఆ స్థలాలో రేకుల షెడ్లను నిర్మించటమే కాకుండా ఆ షెడ్లను తమ సొంత ఆస్తులుగా భావించి అద్దెకి ఇస్తున్నారని ఫిర్యాదు చేశారు. అంతే కాకుండా తమకున్న పరపతిని ఉపయోగించి షెడ్లకు విద్యుత్ కనెక్షన్లు, ఇంటిపన్నులను సృష్టిస్తున్నారు. ఇలా ఆక్రమించుకుంటూ పోతే రాబోవు రోజులలో కూతలేరు వంక కనుమరుగు అవ్వటంలో ఎటువంటి అతిశయోక్తి లేదన్నారు. ప్రస్తుతం కూతలేరు వంక మొగలిరేకుల చెట్ల నుంచి అయ్యప్ప స్వామి ఆలయం వరకు ఆక్రమణలు ఒకరకంగా వుండగా, అయ్యప్ప స్వామి ఆలయం నుంచి కూతలేరు బ్రిడ్జి వరకు మరొకరకంగాను మరియు బ్రిడ్జి నుంచి స్మశానం వరకు ఆక్రమణలు చెప్పలేని విధంగా ఉన్నాయనటం జగమెరిగిన సత్యం. పరిస్థితి ఇలాగే కొనసాగితే రాబోవు రోజులలో చివరికి వాహనాలు తిరగడం కూడా కష్టతరమౌతుందని.. తహసీల్దార్ సత్వరమే స్పందించి కబ్జాదారులపై చట్టపరమైన చర్యలు తీసుకుని దురాక్రమణ కట్టడాలను తొలగించి కూతలేరు వంకను బ్రిడ్జిని కాపాడాలని కోరారు.

కార్పొరేట్ షాపులు తొలగించాలి

విశాలాంధ్ర-గుంతకల్లు: పట్టణంలో కార్పొరేట్ షాపులు వెంటనే తొలగించాలని రజక సంఘం జిల్లా నాయకులు దేవేంద్రప్ప అన్నారు. పట్టణంలోని గంగానగర్‌లో సోమవారం రజక సంఘం ఫంక్షన్ హాల్ నందు క్షవర వృత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమా వేశం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా రజక సంఘం జిల్లా నాయకులు దేవేంద్రప్ప, కాటికాపుర్ల సంఘం నాయకులు రమేష్, సం చార జాతుల నాయకులు శ్రీనివాసులు హాజరైనారు. క్షవర వృత్తిదారుల సంఘం పట్టణ అధ్యక్షుడు బెలగంటి లక్ష్మీనారాయణ అధ్యక్షతన నిర్వహించారు. ప్రజా సంఘాల నాయకులు నాయకులు ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు స్వామిదాస్. వాల్మీకి సంఘం పట్టణ అధ్యక్షులు ఎల్లప్ప, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకులు రమేష్ సిఐటియు పట్టణ కార్యదర్శి సాకే నాగరాజు డివైఎఫ్ఐ పట్టణ అధ్యక్షుడు సురేంద్రబాబ. నాయకులు ఈనెల 17 నుంచి 22 వరకు నిరసన కార్యక్రమాలకు సంపూర్ణ మద్దతు ప్రకటించారని, కార్పొరేట్ మంగళ షాపును తొలగించి సాంప్రదాయ మంగళి షాపులను కాపాడుకుందామన్నారు. నాయకులు తిమ్మప్ప, బాలకృష్ణ. అజయ్. అంజి, బాల పాల్గొన్నారు.

ఎయిడ్స్ అవగాహన ప్రచార రథం ప్రారంభం

విశాలాంధ్ర-అనంతపురం: ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ మండలి ప్రాజెక్టు డైరెక్టర్ ఆదేశాల మేరకు జిల్లాలో రెండు నెలలపాటు నిర్వహించే ప్రచార కార్యక్రమంలో భాగంగా ఎల్ఇడి డిస్ప్లే కలిగిన ప్రచార వాహనాన్ని డీఎంహెచ్ఓ ఈబీ దేవి వైద్య, ఆరోగ్య శాఖ కార్యాలయంలో పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. ఈ వాహనాన్ని జన సమ్మర్థ ప్రదేశాలలో నిలపాలని, హెచ్.ఐ.వి. ప్రభావిత ప్రాంతాలలో వినియోగించాలని తెలిపారు. జిల్లా లెప్రసి, ఎయిడ్స్ క్షయ నియంత్రణ అధికారి డాక్టర్ అనుపమ జేమ్స్ మాట్లాడుతూ ఏపీ ఎస్ఏసిఎస్ అధికారుల ఆదేశాల మేరకు ఈ వాహనాన్ని రోజుకు 6-8 ప్రాంతాల్లో నిలిపి, హెచ్.ఐ.వి./ఎయిడ్స్, సుఖ వ్యాధులు, కౌమార ఆరోగ్యం, మాదక ద్రవ్యాల దుష్పరిణామాల పట్ల అవగాహన కల్పించేందుకు వీడియోలు ప్రదర్శిస్తామన్నారు.డెమో త్యాగరాజు, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ విభాగం క్లస్టర్ ప్రోగ్రాం మేనేజర్ వెంకట రత్నం పాల్గొన్నారు.

ఆర్‌డీటీ సంస్థను పునరుద్ధరించండి..

విశాలాంధ్ర-కూడేరు: కేంద్ర ప్రభుత్వం ఆర్‌డీటీ ఎఫ్.సీ.ఆర్.ఏ.ను వెంటనే పునరుద్దరణ సేయాలని సోమవారం. కూడేరు తహసీల్దార్ కార్యాలయము లో. హరిత దివ్యాంగుల సేవాసమితి.రాష్ట్ర అధ్యక్షులు బి. మోహన్ నాయక్. డిప్యూటీ తహసీల్దార్‌కు సోమవారం వినతిపత్రం అందజేశారు. అనంతరం మోహన్ నాయక్ మాట్లాడుతూ రెన్యూవల్ కాకపోవడంతో నిధులు మంజూరు కాక పేద ప్రజలకు విద్య, వైద్యం, ఉపాధి సంక్షేమం రైతులకు డ్రిప్ అన్ని కార్యాక్రమాలు ఆగిపోయ్యాయి అన్నారు విద్యార్థులు ఫీజులు అందక కళాశాలలు మానేస్తున్నారన్నారని, తల్లిదండ్రులు కూలీ పనులు వెల్ల వచ్చే ఆదాయంతో విద్యార్థులను పోషించడమే కష్టంగా మారిందన్నారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.

గాలికుంటు టీకా పంపిణీ

విశాలాంధ్ర-రాప్తాడు: జాతీయ పశువ్యాధి నివారణ పథకం కింద అక్టోబర్ 15 వరకు ఏడవ రౌండ్, గాలికుంటు వ్యాధి నివారణ కార్యక్రమాన్ని జిల్లా పశుసంవర్తక శాఖ సంయుక్త అధికారి డాక్టర్ టీవీ సుధాకర్ సోమవారం రాప్తాడు, బండమీదపల్లి, ఎం.చెర్లోపల్లి గ్రామాల్లో ప్రారంభించగా, రాప్తాడు గ్రామంలో జరిగిన వ్యాక్సినేషన్ కార్యక్రమానికి డివిజనల్ అధికారి డాక్టర్ రమేష్‌రెడ్డి, ఆడిషనల్ ఏడీ రవిబాబు హాజరయ్యారు. పశువుల్లో తీవ్ర జ్వరం, నీరసం, నోటి నుండి తీగలాగా చొంగ కారడం, నోరు, కాలిగిట్టల మధ్యలో పుండ్లు రావడం, చూడి పశువులు ఇసుకపోవటం లాంటి లక్షణాలు ఉంటాయన్నారు. నాలుగు నెలలు పైబడిన అన్ని పశువులకు గాలికుంటు టీకాలు వేయించుకోవాలన్నారు. ఏడీ ప్రకాష్, డాక్టర్ సోమేశ్వరి, సర్పంచ్ సాకే తిరుపాల్ పాల్గొన్నారు.

అభివృద్ధి పథంలో రాష్ట్రం

విశాలాంధ్ర-పామిడి : పామిడి పట్టణ పరిధిలోని నెహ్రూ కాలనీలో ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తనయుడు గుమ్మనూరు ఈశ్వర్ ముఖ్య అతిథిగా హాజరై తహసీల్దార్ షర్మిల, ఎంపీడీవో అశ్వత్థ నాయుడు, కూటమి నాయకుల ఆధ్వర్యంలో లబ్దిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు. అనంతరం మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో వైయస్ జగన్మోహన్ బొమ్మ ఉండేదని.. ఇప్పుడు మన ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు అర్హుల ఫోటో తప్ప ఇంకెవరి ఫోటో కూడా రైస్ కార్డ్ మీద ఉండకూడదని ఒక మంచి సంకల్పంతో ఈ స్మార్ట్ కారులను ప్రవేశ పెట్టారన్నారు. ఆయన ఆధ్వర్యంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో పరుగులు పెడుతుందని పేర్కొన్నారు.

పత్తిపై తేమ కత్తి..

విశాలాంధ్ర-బొమ్మనహాళ్ : ఇటీవల అడపాదడపా కురుస్తున్న వర్షాలతో రైతులకు అవస్థలు తప్పడం లేదు. నేమకల్లు గ్రామంలో 90 ఎకరాల్లో పత్తి ముందుగా సాగు చేశారు. వర్షాలకు తడిసిన పత్తిని రహదారి ఖాళీ ప్రదేశాలు, పంట పొలాల్లో ఆరుబెట్టుకొనేం దుకు అవస్థలు పడుతున్నారు. పత్తి పంట కాయదశకు వచ్చినప్పుడు వర్షాలు రావడంతో తేమకు కాయలు రాలి, దిగుబడి రాలేదని, ఉన్న పత్తిని కోత చేసి మార్కెటుకు తరలించేందుకు రైతులు ప్రయత్నిస్తున్నారు.

ఘనంగా ఇంజనీర్స్ డే ..

విశాలాంధ్ర-యాడికి: స్థానిక స్టార్ ప్యారడైజ్ హైస్కూల్‌లో ప్రఖ్యాత ఇంజనీర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతిని పురస్కరించుకుని ఇంజనీర్స్ డేను సోమవారం ఘనంగా నిర్వహించారు. కరస్పాండెంట్ నాగేంద్ర మాట్లాడుతూ భారతదేశ సాంకేతిక నైపుణ్యాన్ని ప్రపంచ దేశాలకు చాటిచెప్పిన మహనీయుడు మోక్షగుండం విశ్వేశ్వ రయ్య అని తెలిపారు. ఆయన స్ఫూర్తితో విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి భవిష్యత్తులో అత్యున్నత స్థాయిలో రాణించాలని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శశినేత్ర, పరమేష్,అమరావతి, కుమారి పాల్గొన్నారు.

వన్ నేషన్ వన్ కార్డుల పంపిణీ

విశాలాంధ్ర-డి.హీరేహాళ్: హిరేహల్ గ్రామంలో వన్ నేషన్‌వన్ కార్డ్‌లను (రేషన్ కార్డ్) టిడిపి మండల నాయకులు ఇంటింటికీ వెళ్లి పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ హనుమంత్ రెడ్డి ఆర్యవైశ్య స్టేట్ డైరెక్టర్ నాగల్లి రాజు మండల కన్వీనర్ కాదలూరు మోహన్ రెడ్డి శ్రీరాములు మా కాశి వెంకటేష్ బెలగల్ బసవరాజ్ పాల్గొన్నారు.

మిషన్ బోల్తా మహిళ మృతి

విశాలాంధ్ర-కణేకల్లు: గరుడ చేడు మీండ్లపల్లి మధ్యలో వేరుశెనగ కాయల మిషన్ బోల్తా కొట్టడంతో గౌరమ్మ అనే ఆమె అక్కడికక్కడే మృతి చెందగా నలుగురు గాయపడ్డారని ఎస్ఐ నాగమధు తెలిపారు. వెంటనే వారిని ప్రభుత్వాసుపత్రికి తరలించగా డాక్టర్ షరీఫ్, చంద్రశేఖర్ వారిని పరీక్షించి ఇద్దరిని అనంతపురం తరలించగా ఇద్దరినీ కనేకల్ హాస్పిటల్‌లోనే అడ్మిట్ చేయించుకుని స్కానింగ్. ట్రీట్మెంట్ ఇచ్చారు

సైబర్ నేరాలపై అవగాహన

విశాలాంధ్ర-డి.హీరేహాళ్ : మండల కేంద్రంలోని పలు పాఠశాలలో ఎస్పీ జగదీష్ ఆదేశాల మేరకు సురక్ష వెహికల్ ద్వారా సోమవారం సైబర్ నేరాలపై పోలీసులు అవగాహన కల్పించారు. మండల కేంద్రంలోని కె.జి.బి.వి, బీసీ హాస్టల్ జడ్పీ ఉన్నత పాఠశాలలలో సైబర్ నేరాలు-అనర్థాలపై అవగాహన చేపట్టారు. "సురక్ష" ఎల్ఈడి డిస్‌ప్లే బొలేరో వాహనాన్ని ఆయా గ్రామాలు పాఠశాలలకు తీసికెళ్లి నేరాలపై ప్రొజెక్టర్ ద్వారా వీడియోలు చూయిస్తూ ప్రజలు/ విద్యార్థులను అప్రమత్తం చేశారు. గుడ్‌టచ్ - బ్యాడ్ టచ్, బాల్య వివాహాలు, సైబర్ నేరాలు(డిజిటల్ అరెస్టు, పార్ట్ టైం జాబ్ ఫ్రాడ్స్, ఏపికె ఫైల్ ఫ్రాడ్, స్టాక్ మార్కెట్ ఫ్రాడ్)... రోడ్డు ప్రమాదాలు నియంత్రణ (హెల్మెట్ / సీట్ బెల్టు ధరించడం, తదితర రోడ్డు భద్రతా నియమాలు, గంజాయి, మాదక ద్రవ్యాలు అనర్థాలపై అవగాహన చేశారు. ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు.

బెల్టుషాపులు నివారించి మద్యం అరికట్టండి

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ ప్రాంతంలో అడుగడుగునా వెలిసిన బెల్ట్ షాపులు నివారించి మద్యం అరికట్టాలని కోరుతూ సోమవారం ఉరవకొండలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక వద్ద వివిధ ప్రజా సంఘాలు, వామపక్ష పార్టీకి చెందిన నాయకులు ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉరవకొండతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో కూడా విచ్చలవిడిగా బెల్ట్ షాపులు నిర్వహిస్తున్నారని వీటిని ఎందుకు అరికట్టడం లేదని ఎక్సైజ్ ఎస్సై పోతలయ్యను నిలదీశారు. అధికారులు అసమర్థత అవినీతి వల్ల గుడులు, బడులు,ప్రధాన రహదారులు లాంటివి కూడా పట్టించుకోకుండా మద్యం అమ్ముతున్నారని అందుబాటులో మద్యం దొరుకు తున్నందువల్ల ఎప్పుడో ఒకసారి తాగే వాళ్ళు కూడా నిత్యం తాగుతున్నారని అన్నారు. వీటివల్ల నిత్యం ఇళ్లల్లో మహిళలు ఇబ్బందులు పడుతున్నారని, దాడులకు గురవుతున్నారని తెలియజేశారు. ప్రశాంతమైన ఊరు ఎప్పుడు గొడవలు జరుగుతాయని భయపడాల్సిన పరిస్థితి ఉందని తెలియజేశారు. ఏ స్థాయిలో అండదండలున్న వారిపై కూడా కేసు నమోదు చేయాలని మద్యం పూర్తిగా నివారించాలని లేనిపక్షంలో బెల్ట్ షాపులపై దాడులకు దిగుతామని తెలిపారు. రైతు, వ్యవసాయ కార్మిక సంఘం వామపక్ష పార్టీకి చెందిన నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ హిందీ దివస్ వేడుకలు

విశాలాంధ్ర-కదిరి : కదిరి రూరల్ పరిధిలోని ఎరుకలవాండ్లపల్లి సమీపంలోని హరీష్ పాఠశాలలో సోమవారం జాతీయ హిందీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తొలుత ప్రిన్సిపాల్ ఎం.ఎస్. కిరణ్ జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ప్రిన్సిపాల్ కిరణ్ జ్యోతి మాట్లాడుతూ హిందీ భాష జాతీయ భాష అయినప్పటికీ ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా హిందీ భాష వ్యాప్తి చెందుతోందన్నారు. ప్రతి విద్యార్థి హిందీ భాషపై పట్టు సాధించాలని సూచించారు.భారత జాతీయోద్యమంలో అఖిల భారతాన్ని జాగృతం చేసి, ఏకతాటిపై నడిపేందుకు హిందీ భాష ఆనాడు దోహదపడడంతో 1949 సెప్టెంబరు 14న రాజ్యాంగంలోని 351వ అధికరణం 8వ షెడ్యూల్‌లో హిందీని కేంద్ర ప్రభుత్వం అధికార భాషగా గుర్తిస్తూ పొందుపరిచినట్లు గుర్తు చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు బాదుల్లా, ప్రకాశం,ఆశ బేగం, రంగనాయకమ్మ, అఫ్రషున్నీసా పాల్గొన్నారు.

హిందీ బాష నేర్చుకుంటే ఎక్కడైనా బతకవచ్చు..

విశాలాంధ్ర - హిందూపురం : పరిగి మండలం మోదా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం 'హిందీ దివస్' వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయులు హిందీ భాషను నేర్చుకోవడం ద్వారా ప్రపంచంలో ఎక్కడైనా సులువుగా పర్యటించవచ్చని తెలిపారు. పాఠశాల ప్రధానో పాధ్యాయురాలు ఉమాదేవి, పాఠశాల సీనియర్ ఆంగ్ల ఉపాధ్యాయులు కరణం గురురాజారావు, పాఠశాల సాంఘిక శాస్త్రం ఉపాధ్యాయులు మదన్ మోహన్ రెడ్డిలను హిందీ ఉపాధ్యాయురాలు డాక్టర్ హెబ్జిబా గ్రేసి ఘనంగా సన్మానించారు. అలాగే పాఠశాలకు దాదాపు రూ.20 వేల విలువచేసే పోడియంను ఆమె అంద జేశారు. హిందీభాష ప్రాముఖ్యతపై విద్యార్థులచే నాటికలు, సాంస్కృతిక నృత్యాలు, ప్రముఖ హిందీ కవుల వేషధారణ అందరినీ ఆకట్టుకున్నాయి. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రెవెన్యూ సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం తగదు

పరిటాల శ్రీరామ్ నిలదీత

విశాలాంధ్ర, తాడిమర్రి : తాడిమర్రి మండలంలో నెలకొన్న రెవెన్యూ సమస్యల పరిష్కారంలో అధికారుల నిర్లక్ష్యంపై ధర్మవరం తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గత కొన్ని రోజులు మండల పరిధిలోని భూ సమస్యల పరిష్కారం బాధితులు తహసీల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా పట్టించుకోవడం లేదు. కొందరు వీఆర్ఓలు తహసీల్దార్ పేరు చెప్పి.. దాట వేస్తుండగా తహసీల్దార్ కార్యాలయంలో కూడా సరైన సమాధానం లేకపోవడంతో పలువురు బాధితులు శ్రీరామ్ వద్దకు వెళ్లారు. దీనిపై ఫోన్ ద్వారా సమస్య వివరించిన పట్టించుకోకపోవడంతో సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో జరుగుతున్న గ్రీవెన్స్ కు శ్రీరామ్ బాధితులతో కలసి వెళ్లారు. తహసీల్దార్ వద్దకు వెళ్లిన బాధితుల ఆవేదనను వినిపించారు. కొన్ని ఉదాహరణలను కూడా చూపిస్తూ.. ఎందుకు వీటిని పరిష్కరించడం లేదన్నారు. సమాధానం దాట వేస్తున్న వీఆర్ఓలను కూడా అధికారులు పిలిపించారు. వారు ఒకరిపై ఒకరు చెప్పుకోవడంతో బాధితులు, శ్రీరామ్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. తాతల కాలం నుండి ఉన్న భూమిని ఇతరుల పేరు మీదకి మార్చడం.. ఆస్తులను తగ్గించడం లాంటివి చేశారన్నారు. అసలు తమ ప్రమేయం లేకుండా రికార్డులు ఎలా మారుస్తారని బాధితులు నిలదీశారు. దీనిపై తహసీల్దార్ అసలు పట్టించుకోవడం లేదని ఆయన ముందే చెప్పారు. శ్రీరామ్ మాట్లాడుతూ న్యాయమైన వాటిని కూడా పరిష్కరించడానికి నెలల తరబడి తిప్పడం సరైంది కాదని.. ఇక నుంచి ఒకరిపై ఒకరు చెప్పుకుంటూ కాలయాపన చేయడం సరైంది కాదన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కూచి రాము పథకమూరి జనార్దన్ నాయుడు బీసీ సెల్ ముసుగు శ్రీనివాసులు శ్రీనివాస్ రెడ్డి పక్కిరెడ్డి మాజీ కన్వీనర్ కొణిదల సాయికుమార్, ఫీల్డ్ అసిస్టెంట్ ఫకీరు గాళ్ళ గణేష్ మురళి గౌడ్ పిన్నదరి సదా పుల్లంపల్లి అశోక్ కుమార్ పాల్గొన్నారు

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

విశాలాంధ్ర-ధర్మవరం: ఎన్టీఆర్ వైద్య సేవల విషయంలో ప్రభుత్వంపై వైసీపీ చేస్తున్న దుష్ప్రచారాన్ని నమ్మవద్దని ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్ తెలిపారు. సోమవారం టీడీపీ కార్యాలయంలో నియోజకవర్గంలోని 10మందికి 9.95లక్షల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులు చెక్కులను శ్రీరామ్ అందజేశారు. చెక్కులు తీసుకున్న బాధితులు ఆయనతో పాటు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్స పొంది ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న వారిని సీఎంఆర్ఎఫ్ ద్వారా ముఖ్యమంత్రి ఆదుకుంటున్నారన్నారు. కొన్ని రోజులుగా మెడికల్ కళాశాలల నిర్మాణాలు, ఎన్టీఆర్ వైద్య సేవల విషయంలో వైసీపీ దుష్ప్రచారం చేస్తోందని ఇలాంటివి నమ్మవద్దని.. మెడికల్ కళాశాలలతో పాటు ఎన్టీఆర్ వైద్య సేవల్ని ఎక్కడా ప్రైవేటుపరం చేయడం లేదన్నారు.

అభివృద్ధి సంక్షేమంపై వైసీపీ దుష్ప్రచారం మానుకోవాలి

హంద్రీనీవా నీటితో ప్రతి చెరువును నింపుతాం

ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్

విశాలాంధ్ర-కదిరి : అభివృద్ధి సంక్షేమంపై వైసిపి దుష్ప్రచారం మానుకోవాలని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక ఆర్అండ్‌బీ బంగ్లా లో నియోజకవర్గంలోని 33 మందికి రూ. 29,82,196 సీఎం సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 16 నెలల కాలంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో అభివృద్ధి, ప్రజాసంక్షేమం పరుగులు పెడుతుందన్నారు. దీన్ని చూసి వైసీపీ నాయకులు ఓర్వలేక అడ్డగోలు ఆరోపణలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల్లో కూటమి ప్రభుత్వంపై స్పష్టమైన నమ్మకం కలిగిందన్నారు.వైసీపీని ప్రజలు,రైతులు ఎన్ని చెప్పిన నమ్మే పరిస్థితిలో లేరని హితువు పలికారు. రానున్న కాలంలో నియోజకవర్గంలోని ప్రతి చెరువును హంద్రీనీవా నీటితో నింపుతామని భరోసా ఇచ్చారు.గంజాయి వాడకంపై ఉక్కుపాదం మోపుతామన్నారు.

సీఐటీయూ నుంచి ఏఐటీయూసీలో పలువురు చేరిక

విశాలాంధ్ర-కదిరి : సీఐటీయూ నుండి ఏఐటీయూసీలో పలువురు చేరినట్లు ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి రాజారెడ్డి, సీపీఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్ తెలిపారు. ఆదివారం ఎఐటియుసి జిల్లా వర్కింగ్ కమిటీ సమావేశం కదిరి పట్టణంలో ఎన్జీవో హెూంలో జరిగిన సిఐటియు అంగన్వాడీ యూనియన్ జిల్లా మాజీ అధ్యక్షురాలు మాబున్నీసాతో పాటు మరి కొంతమంది ఏఐటీయూసీలో చేరినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు సురేంద్ర చౌదరి, జిల్లా ప్రధాన కార్యదర్శి అంజనేయులు పాల్గొన్నారు.

శాశ్వత తహసీల్దారును ఏర్పాటు చేయండి

సీపీఐ డిమాండ్

విశాలాంధ్ర-చిలమత్తూరు : స్థానిక మండల రెవెన్యూ కార్యాలయంలో ఇంచార్జ్ తహసిల్దార్ వద్దు శాశ్వత తహసిల్దార్‌ను ఏర్పాటు చేయాలని సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో సిపిఐ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి గోవిందరెడ్డి డిమాండ్ చేస్తూ డిప్యూటీ తహసిల్దార్ జగన్నాథ్ కు వినతి పత్రం అందజేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంచార్జ్ తహసిల్దార్ సకాలంలో ఉండకపోవడంతో రైతులకు వన్ బీలు, అడంగల్లు, ఇన్ కంసర్టిఫికెట్లు, తదితరములు పొందాలన్న మండల వ్యాప్తంగా రైతులు పలు రకాలుగా ఇబ్బందులు పాలవుతున్నారని తెలిపారు. కావున వెంటనే సంబంధిత అధికారులు స్పందించి శాశ్వత తహసిల్దార్‌ను నియమించి రైతుల సమస్యలు పరి ష్కారం చేయాలని కోరుతున్నారు, ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు జయ చంద్రారెడ్డి, తిప్పన్న, రామచంద్ర, నరసింహప్ప పాల్గొన్నారు.

రెచ్చగొట్టే రాజకీయాలు చేస్తే సహించేది లేదు

విశాలాంధ్ర-ధర్మవరం: గత ప్రభుత్వంలో జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రజలను మోసం చేయడమే పనిగా పెట్టుకుని, నేడు ఓడిపోయి అధికార కూటమిలో ఉన్న ఎన్డీఏ కూటమి ప్రభుత్వాన్ని కులాలను అడ్డుపెట్టుకొని రెచ్చగొట్టేలా రాజకీయాలు చేస్తే సహించి ఊరుకునేది లేదని, జగన్మోహన్ రెడ్డిని, పేర్నినానికి, రోజాను తీవ్రంగా హెచ్చరించారు. సోమవారం జనసేన పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేస్తున్న అభివృద్ధిని ఓర్వలేకనే బురద చల్లడం సరైన పద్ధతి కాదని హితవు పలికారు. సైకో బ్యాచ్తో ఇష్టం వచ్చిన విధంగా అసభ్య పదజాలంతో తిట్టిస్తున్నారని, ఇది ఇలాగే కొనసాగితే మా పార్టీ గట్టిగా బుద్ధి చెబుతుందని తెలిపారు. పవన్ కళ్యాణ్ పై విమర్శలు చేసే స్థాయి మీకు లేదని నీవు జబర్దస్త్ వంటి కార్యక్రమాలు చేసుకోవడానికి సరిపోతుందని హితవు పలికారు. రాష్ట్ర ప్రజలు ఛీ కొట్టి ఓడించినా కూడా వైయస్సార్ పార్టీకి బుద్ధి రాలేకపోవడం సిగ్గుచేటు అన్నారు. వైసీపీ హయాంలో ఎక్కడైనా రోడ్డు వేశారా?, పాలించిన ఐదు సంవత్సరాలు కబ్జాలు దోపిడీలు, దౌర్జన్యాలు ప్రశ్నించే వారిపై కేసులు నమోదు చేయడానికి మీకు సమయం సరిపోయిందని తెలిపారు. అందుకే ప్రజలు 11 సీట్లకు పరిమితం చేసి ప్రతిపక్ష హెూదా లేకుండా చేసినా జగన్మోహన్ రెడ్డికి బుద్ధి రాలేదని ధ్వజమెత్తారు. జగన్మోహన్ రెడ్డి నవరత్నాలు అంటూ ప్రజలను నవ మోసాలు చేశారని, సూపర్ సిక్స్ హామీలు ఇచ్చి వాటిని ఏడాదిలోనే అమలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కిందన్నారు.

పన్నులు చెల్లించి మున్సిపాలిటీకి సహకరించండి

విశాలాంధ్ర-పుట్టపర్తి: మున్సిపాలిటీ పరిధిలో ఇంటి పన్నులు కులాయి పనులు చెల్లించి మున్సిపాలిటీకి సహకరించాలని కమిషనర్ క్రాంతి కుమార్ పేర్కొన్నారు. సోమవారం కమిషనర్ క్రాంతి కుమార్ మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో ఆస్తి పన్ను నీటి పన్నులు బకాయిలు పేరుకుపోయాయని, బకాయిలు పెండింగ్లో ఉన్న బకాయి దారుల నుంచి పన్ను వసూలు చేయుటకు ప్రతి సచివాలము నుంచి ఒక నోడల్ ఆఫీసర్‌ను వేయడం జరిగిందన్నారు. నోడల్ అధికారి సచివాలయ సిబ్బంది ఒక టీంగా ఏర్పడి పన్నులు వసూలు చేయాలని కమిషనర్ ఆదేశించారు. బకాయి ఉన్న ప్రతి ఇంటి దగ్గరికి వెళ్లి పన్నులు వసూలు చేయాలన్నారు.

మెగా రక్తదాన శిబిరం విజయవంతం

విశాలాంధ్ర-ధర్మవరం: రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ జన్మదినోత్సవం సందర్భంగా ధర్మవరం పట్టణంలో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించారు. సత్యన్నసేన ఆధ్వర్యం లో ధర్మవరం ఎన్డీఏ కార్యాలయం ప్రాంగణంలో ఉదయం మెగా రక్తదాన శిబిరం విజయవంతంగా నిర్వహించబడింది. వందలాది మంది కార్యకర్తలు, యువతీ యువకులు, సామాజిక సేవా నిబద్ధత కలిగిన ప్రజలు పాల్గొని రక్తదానం చేశారు. రక్తదానం ద్వారా అనేక ప్రాణాలను రక్షించే అవకాశం లభించిందని, రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికి తమ హృదయపూర్వక కృతజ్ఞతలు మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా హరీష్ బాబు, సత్యన్నసేన ప్రతినిధులు మాట్లాడుతూ- "రక్తదానం అనేది ప్రాణదానం. మంత్రి సత్యకుమార్ యాదవ్ స్ఫూర్తితో సత్యన్నసేన చేస్తున్న ఈ సేవా కార్యక్రమాలు సమాజా నికి దోహదపడుతున్నాయి అని తెలిపారు. భవిష్యత్తు లో మరిన్ని సేవా కార్యక్రమాలను చేపట్టను న్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు, సత్యన్నసేన ప్రతినిధులు బాలు, విక్రమ్ పాల్గొన్నారు.

చేనేత కార్మికులకు 200 యూనిట్లు ఉచితంగా విద్యుత్ అమలు చేయాలి

విశాలాంధ్ర-సోమందేపల్లి: ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం జిల్లా నాయకులు శీలా నారాయణస్వామి, మండలంలోని చేనేత కార్మికులతో కలిసి మండల కేంద్రంలో డిప్యూటీ తాసిల్దార్ రెడ్డి శేఖర్ సోమవారం వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నికల హామీలో ఇచ్చిన భాగంగా చేనేతలకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్తు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా వెంటనే అమలు చేయాలని కోరారు. అలాగే చేనేత కమిషనర్ విద్యుత్తుకు బిల్లులు చెల్లించాలని..అక్కడక్కడ మాత్రమే బిల్లులు వస్తున్నాయని పత్రికాముఖంగా చెప్పడం జరిగింది. కానీ ఇంతవరకు ఎక్కడే గాని చేనేతలకు ఉచిత విద్యుత్తు "0" ఇంతవరకు రావడం లేదు. 50 సంవత్సరాలు నిండిన చేనేత కార్మికుడు చేనేత పెన్షన్ కోసం 2023లో దరఖాస్తు చేసుకుని పెన్షన్ కోసం ఎదురు చూస్తున్నారన్నారు. చేనేత కార్మికులకు పరికరాలు మరియు వర్క్ షెడ్లు కోసం ఇంతకు మునిపే దరఖాస్తు చేసుకున్నారని, అధికారులు విచారణ చేసి పత్తాలేకుండా పోయారన్నారు. సోమందేపల్లిలో నూతనంగా ఏర్పాటు అయ్యే క్లస్టర్ లో చేనేత కార్మికులకు న్యాయం చేయాలని కోరారు. చేనేత భరోసా రూ.25 వేలు ప్రతి చేనేత కార్మికునికి న్యాయం జరిగేలా విధివిధానాలు ప్రకటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దాసరి సుధాకర్, మామిళ్ళ శ్రీనివాసులు, మనతూరి ఈశ్వర్, కొత్తపల్లి బెస్త కిష్టప్ప, కుమ్మర కిష్టప్ప, ఈడిగ నాగరాజు, వడ్డే నాగరాజు పామిశెట్టి, మల్లికార్జున, బెస్త వెంకటేశ్వర్లు, కాశీం చేనేత కార్మికులు పాల్గొన్నారు.

ఆలయ హుండీలో నగదు చోరీ

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని సిద్దయ్య గుట్టలో గల శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ ఉండి రెండవసారి దొంగతనానికి గురైంది. ఆలయ కమిటీ అధ్యక్షురాలు సంకారపు జయ శ్రీ, ఉపాధ్యక్షులు పుట్లూరు నరసింహులు మాట్లాడుతూ గతంలో హుండీని పగలగొట్టి, అందులో డబ్బులు కూడా దొంగతనం చేయడం జరిగిందని, తర్వాత ఆ దొంగ తెలివిగా తన దగ్గర ఉన్న బీగం వేసి వెళ్లాడని, 15 రోజులకు ఒకసారి ఉండి లెక్కింపు చేయడం జరుగుతుండేదని తెలిపారు. కొద్దిరోజుల తర్వాత చూడగా బీగం తేడా ఉండడంతో తిరిగి నూతన బీగం వేశామన్నారు. హుండీ బీగాన్ని పగలగొట్టి, సొమ్ముతో పరారయ్యాడని తెలిపారు. దాదాపుగా 3000 రూపాయల వరకు వచ్చేదని తెలిపారు. ఆలయ కమిటీ వారు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు.

ఘనంగా ఇంజనీర్ల దినోత్సవం

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని రిషి పాఠశాలలో ఘనంగా ఇంజనీర్ల దినోత్సవ వేడుకలను నిర్వహించుకున్నారు. సోమవారం హెడ్మాస్టర్ కరణ్ స్వరూప సింగ్ ఆధ్వర్యంలో పట్టణంలోని కళాశాల సర్కిల్ వద్ద గల అబ్దుల్ కలాం విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. తదుపరి విద్యార్థులు ఇంజనీర్ల కార్యాలయాలకు వెళ్లి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం హెడ్మాస్టర్ కరణ్ స్వరూప సింగ్ మాట్లాడుతూ దేశ అభివృద్ధికి ఇంజనీర్లు వెన్నెముక వంటి వారిని తెలిపారు. డాక్టర్ అబ్దుల్ కలాం స్ఫూర్తితో సమాజానికి ఉపయోగపడే ఆవిష్కరణలు నేటి ఇంజనీర్లు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డీన్ భాస్కర్, సీఈఓ రవీంద్ర, వైస్ ప్రిన్సిపాల్ కళ్యాణి, ఏవో రంగారెడ్డి, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

తారక రామాపురం మోడల్ ప్రాథమిక పాఠశాలలో ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో అరబింద గోష్ 153 వ జయంతి, మోక్షగుండం విశ్వేశ్వరయ్య 1064 వ జయంతి(ఇంజనీర్స్ డే) వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. అనంతరం జిల్లా గౌరవ సలహాదారుడు అన్నమరవిందు దేశ నాయకుల చిత్రపటాలకు పూలమాలతో ఘనంగా నివాళులర్పించారు. ముఖ్యఅతిథిగా బిజెపి ప్రథమ కార్యదర్శి అన్నం లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులకు నోటు పుస్తకాలు పెన్నులు, విద్యా సామగ్రిని వీహెచ్పి విభాగ్ కార్యదర్శి పులి చర్ల వేణుగోపాల్ వితరణ చేశారు. హెడ్మాస్టర్ హరిప్రసాద్, విహెచ్పి కార్యదర్శి దేవరకొండ రామానుజులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఘనంగా అంతర్జాతీయ ప్రజాస్వామ్య దినోత్సవం...

విశాలాంధ్ర-ధర్మవరం : పట్టణంలోని కె.హెచ్. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రాజనీతి శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ ప్రజాస్వామ్య దినోత్సవ వేడుకను ఘనంగా నిర్వహించారు. రాజకీయ శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ బి.గోపాల్ నాయక్ అధ్యక్షత వహించగా, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.ప్రభాకర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. డాక్టర్ బి.గోపాల్ నాయక్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యాన్ని బలపరచడంలో విద్యార్థులు ముఖ్యమైన పాత్ర వహించాలని అంబేద్కర్ చెప్పినట్టు మనం నిత్యం ప్రజాస్వామ్యంలో అప్రమత్తంగా ఉండాలని లేదంటేయ్ పాలకులు నిర్వీర్యం చేస్తారని అన్నారు. ముఖ్య అతిథిగా డాక్టర్ కె.ప్రభాకర్ రెడ్డి ప్రజాస్వామ్యం ప్రజల శక్తి, ప్రజల హక్కుల పరిరక్షణకు ఆధారమైన శక్తివంతమైన వ్యవస్థ అని పేర్కొన్నారు. అధ్యాపకులు కిరణ్ కుమార్, పావని, భువనేశ్వరి, ఆనందు పాల్గొన్నారు.

సచివాలయ ఉద్యోగులు సమ్మె నోటీసు

విశాలాంధ్ర-ధర్మవరం: ఆంధ్రప్రదేశ్ గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల ఐక్య చరణ కమిటీ పిలుపుమేరకు పట్టణంలోని గ్రామ, పట్టణ సచివాలయ ఉద్యోగులు మున్సిపల్ కమిషనర్‌కు సమ్మె నోటీసులు అందించారు. ఈ సందర్భంగా సచివాలయ ఉద్యోగులు మాట్లాడుతూ ప్రభుత్వాలు మారిన మా సమస్యలు పరిష్కరించడం లేదని బాధని వ్యక్తం చేశారు. మన హక్కుల సాధనలో ఐక్యతే ప్రధాన బలము అని భవిష్యత్తులో కూడా ఇదే ఉత్సాహము ఐక్యతతో మన ఉద్యమాన్ని ముందుకు తీసుకువెళ్తామని తెలిపారు.

జెవివి రాష్ట్ర కార్యదర్శిగా ఆదిశేషు

విశాలాంధ్ర-ధర్మవరం: ఈనెల 13,14 తేదీలలో విజయనగరంలో జరిగిన జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర మహాసభలో డాక్టర్ ఆదిశేషును రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నుకు న్నట్టు జిల్లా ప్రధాన కార్యదర్శి వి. లోకేష్ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ 500 మంది ప్రతినిధులు హాజరైన ఈ మహాసభలో పాల్గొన్నారన్నారు. భవిష్యత్ కార్యక్రమాల రూపకల్పన జరిగిందన్నారు. నూతన కమిటీని ఎన్నుకున్నట్లు చెప్పారు.

గోరంట్ల కరాటే విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-గోరంట్ల: గోజూరియో కరాటేడు మార్షల్ ఆర్ట్స్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ 12వ నేషనల్ కరాటే ఛాంపియన్ షిప్ కర్నూల్ లోని కన్వెన్షన్ హాల్ లో నిర్వహించారు, బైరెడ్డి రాజశేఖర్ ముఖ్య అతిధి గా ప్రారంభించారు, ఈ టోర్నమెంట్‌లో గోరంట్ల నుండి కరాటే మాస్టర్ రాజేష్ కుమార్ ద్వారా శిక్షణ పొందిన వారిలో 11 మంది 22 ఈవెంట్స్ లో పార్టిసిపేట్ చేయగా అందులో కటా విభాగం లో తేజేష్ కుమార్ అండర్ 13 కేటగిరీలో గోల్డ్ మెడల్ సాధించగా 12/11/10 కేటగిరీలో శశాంక్, తన్విష్ కుమార్, గుగన్‌లు సిల్వర్ సాధించగా సాయి కార్తీక్, పూర్వజ్ కుమార్,ఖాద్రి చౌదరి, సూర్య తేజ్, హరికృష్ణ, బ్రాంజ్ మెడల్స్, బాలికల విభాగంలో దీపిక, జస్సికా రెడ్డి బ్రాంజ్ మెడల్స్ సాధించగా కుమితే విభాగంలో హరికృష్ణ సిల్వర్ మెడల్, శశాంక్, సూర్య తేజ బ్రాంజ్ మెడల్ సాధించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌స్ట్రక్టర్స్ తోరణ దీక్ష, విష్ణు ప్రియ, వెన్య సొపర్ణికలు టీమ్‌కు సారధ్యం వహించారు.

లింగప్పగారి పల్లిలో వైద్య శిబిరం

విశాలాంధ్ర-బుక్కపట్నం : మండల పరిధిలోని సిద్ధరాంపురం, లింగప్ప గారి పల్లి గ్రామాలలో సోమవారం వైద్యాధికారి సురేష్‌కుమార్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. జ్వరాలతో బాధపడుతున్న వారికి వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఇంటింటికి తిరుగుతూ ఫీవర్ సర్వే నిర్వహించారు. గ్రామంలో ప్రతి ఒక్కరు డ్రైడే పాటించాలని, వారానికి మించి నీటి నిల్వను ఉంచుకోరాదని, దోమతెరలు తప్పక వాడాలని, గ్రామాలలో మురుగు నీరు ఉంటే ఆయిల్ బాల్స్ వేయించాలని ఆశ కార్యకర్తలకు సూచించారు. సీజనల్ వ్యాధులైన మలేరియా డెంగీ, టైఫాయిడ్ వంటి వ్యాధులపై ప్రజల అప్రమత్తంగా ఉండి వేడి నీళ్లు తాగడం అలవాటు చేసుకోవాలని సూచించారు. వైద్య సిబ్బంది సుమలత, సాలమ్మ, ఓబులమ్మ, సుస్మిత, కన్వీనర్, మల్లిరెడ్డి, చంద్ర మాణిక్యం ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

సెల్ టవర్ నిర్మాణ పనులు నిలిపివేయాలి

విశాలాంధ్ర-కొత్తచెరువు : మండలంలోని కమ్మ పాలెంలోనే కొత్తచెరువు అమ్మ గుడి వెనుక మురళి స్థలంలో ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మిస్తున్న ఎయిర్‌టెల్ టవర్ నిర్మాణ పనులు వెంటనే నిలిపివేయాలని ఆ ప్రాంత ప్రజలు దామోదర్ నాయుడు, మంజునాథ్, కిరణ్, శ్రీనివాసులు, ఆసన్న, మీరు తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ బాలాంజనేయులు, ఎంపీడీవో కార్యాలయంలో ఏవో ఆంజనేయులు, మేజర్ గ్రామపంచాయతీలో కార్యదర్శి శ్రీనివాసరెడ్డి,కి సోమవారం అధికారులకు వినతి పత్రాలు అందజేశారు. టవర్ నిర్మాణ పనులు నివాసాలు ఉండే దగ్గర ఏర్పాటు చేస్తున్నారని వీటి ద్వారా రేడియేషన్ ప్రభావానికి చిన్నపిల్లలు పెద్దలు తీవ్ర అనారోగ్యానికి గురవుతారన్నారు.

మద్దనకుంట చెరువును విడిపించండి

విశాలాంధ్ర-అమరాపురం : మద్దనకుంట గ్రామానికి చెందిన సర్వే నంబర్ 502 లోగల చెరువుకు సంబంధించిన స్థలం రోజు రోజుకు కబ్జాకు గురవుతుందని దానికి కొలతలు వేయించి కబ్జాకు గురైన స్థలాన్ని విడిపించి గ్రామస్తులకు న్యాయం చేయాలని మద్దనకుంట గ్రామానికి చెందిన టిడిపి పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షులు రఘు యాదవ్ మాజీ సర్పంచ్ శకునప్ప మాజీ ఎంపీటీసీ సభ్యులు రవికుమార్ మల్లేశప్ప, చిత్తన్న, అమరాపురం తహశిల్దార్ లక్ష్మీ నరసింహకు గ్రీవెన్స్‌డే సందర్భంగా వినతిపత్రాన్ని సమర్పించారు. హద్దులు వేయించాలన్నారు.

భూములిస్తే ఉద్యోగం ఇస్తామని పంగనామం

విశాలాంధ్ర-పుట్టపర్తి: భూములు ఇస్తే భూమి ఇచ్చిన కుటుంబంలో ఒక్కొక్కరికి ఉద్యోగం ఇస్తామని చెప్పి లెదర్ ఫ్యాక్టరీ యాజమాన్యం పంగనామం పెకిందని రైతులు వాపోయారు. సోమవారం కలెక్టరేట్‌లో ఈమేరకు మహిళల ఇన్చార్జి డిఆర్ఓ కు ఫిర్యాదు చేశారు. బత్తలపల్లి మండలం రాళ్ల అనంతపురం వద్ద సర్వే నంబర్లు 28,29,32,33 లో 23.89 ఎకరాల భూమిని లెదర్ ఫ్యాక్టరీ కోసం కేటాయించారన్నారు. భూములు ఇచ్చే క్రమంలో భూములు ఇచ్చిన ప్రతి కుటుంబంలోనూ ఒక్కొక్కరికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చి ఇంతవరకు ఉద్యోగాలు ఇవ్వలేదని భూమిని కోల్పోవడంతో జీవనోపాధిని కోల్పోయామని, ఉద్యోగాలు కూడా లేకపోవడంతో జీవనం సాగించడం కష్టతరంగా మారిందని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి న్యాయం చేయకపోతే కోర్టును ఆశ్రయిస్తామన్నారు.

పశువులకు టీకాలు వేయించండి

విశాలాంధ్ర-ఓడిసి రూరల్ : పశు సంపద కలిగిన రైతులు తమ పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని పశు వైద్య సిబ్బంది రైతులకు సూచించారు. సోమవారం తంగేడుకుంట, ఎం.కొత్తపల్లి, నారప్పగారి పల్లి, డబురువారిపల్లి గ్రామాల్లో ఈ కార్యక్రమాన్ని లాంఛనంగా పెనుగొండ డీడీఏ హెచ్.గిరిజతో ప్రారంభించి దాదాపు 374 పశువులకు టీకాలు వేశారు. షెడ్యూల్ ప్రకారం అన్ని గ్రామాల్లో ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తామన్నారు. కార్యక్రమంలో ఏడీఏ హెచ్ డాక్టర్ శివశంకర్ నాయక్, ఓడిసి పసు వైద్యాధికారి డాక్టర్ ప్రవీణ్ కుమార్, ఏహెచ్ఏ యస్‌లు, పలువురు రైతులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే దృష్టికి తాగునీటి సమస్య

విశాలాంధ్ర-గుడిబండ: మండలంలోని కేజీఎన్ పాళ్యం గ్రామంలో నెలకొన్న తాగునీటి సమస్యను గ్రామ ప్రజలు ఎమ్మెల్యే ఎంఎస్ రాజు దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గ్రామంలో నెలకొన్న తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తామని అంతవరకు ట్యాంకర్లలో తాగునీటి సరఫరా చేయాలని ఎంపీడీవో కేశవరెడ్డి పంచాయతీ కార్యదర్శి ప్రకాష్‌లకు సూచించారు. ఎంపీడీవో పంచాయతీ కార్యదర్శిలు గ్రామంలో పర్యటించి ప్రజలతో తాగునీటి ఎద్దడి ఎక్కెక్కడ నెలకొందో పరిశీలించారు. ఈ క్రమంలో కేజీఎన్ పాళ్యం గ్రామస్తులు తాగునీటి సమస్యకు సత్వర పరిష్కారం చూపించిన ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజుకు కృతజ్ఞతలు తెలిపారు.

ఆలయానికి సీసీ కెమెరాల వితరణ

విశాలాంధ్ర-హిందూపురం : పట్టణంలోని నికంపల్లి రోడ్డులో వున్న శ్రీ యల్లమ్మ దేవి దేవాలయానికి ఎరుకల సంఘం వారి అభ్యర్థన మేరకు యల్లమ్మ దేవి దేవాలయానికి నాలుగు సీసీ కెమెరాలను సోమవారం హిందూపురం వైసీపీ ముఖ్య నాయకులు గుడ్డంపల్లి వేణు రెడ్డి వితరణ చేశారు. అయనకు ఎరుకల సంఘం నాయకులు, దేవాలయం కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

ఏపీఐఐసీ డైరెక్టర్ రామకృష్ణకు సన్మానం

విశాలాంధ్ర-రొళ్ల: ఏపీఐఐసీ డైరెక్టర్‌గా రామకృష్ణను సోమవారం తెదేపా మండల నాయుకులు ఘనంగా సన్మానించారు.పార్టీకి నిబద్ధతతో పని చేయడం పార్టీ కార్యక్రమంలో చురుకుగా పనిచేయడంతో మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు,తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆశీస్సులతో రొళ్ల కొండ గ్రామానికి చెందిన రామకృష్ణకి పార్టీ అధిష్టానం ఈ పదవి కట్టబెట్టిందని తెదేపా మండల కన్వీనర్ జీ.కే ఈరన్న, ఆసుపత్రి కమిటీ సభ్యులు బ్యాడగేరి కాంతరాజు,ఎమ్.రాయపురం రామకృష్ణ పేర్కొన్నారు.

సానేవారిపల్లె టీడీపీ కార్యకర్తకు నివాళి

విశాలాంధ్ర-ముదిగుబ్బ: మండలంలోని సానేవారిపల్లె గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త పీట్ల రాములు కి మండల నాయకులు,కార్యకర్తలు భౌతిక కాయం పైన తెలుగుదేశం పార్టీ జెండా కప్పి నివాళులర్పించారు. ఈ సందర్భంగా క్లస్టర్ ఇంచార్జ్ తుమ్మల మనోహర్, రాములు సేవలను స్మరించి, ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు చిన్నగాని నరసింహ యాదవ్, తుమ్మల సూరి, గ్రామ టీడీపీ ఇంచార్జ్ గుత్తా సూర్యనారాయణ, నబి రసూల్ కార్యకర్తలు పాల్గొన్నారు.

రైతులకు యూరియా పంపిణీ

విశాలాంధ్ర-పెనుకొండ : మండల పరిధిలోని శెట్టిపల్లి గ్రామంలో రైతులకు సోమవారం ప్రభుత్వం సరఫరా చేసిన సబ్సిడీ ఎరువులను అధికారులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ స్వాతి, మండల పార్టీ మాజీ కన్వీనర్ సిద్దయ్య, బట్టా రామచంద్ర, వడ్డే రామాంజనేయులు, బట్టా శ్రీధర్ నాయుడు, బట్టా గోపాల్, బూత్ కన్వీనర్ నాగేంద్ర సచివాలయం సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు,

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, మంగళవారం 16, సెప్టెంబరు 2025

ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు

విశాలాంధ్ర-బొమ్మనహాళ్ : ప్రజాసమస్యలపై అందే ఫిర్యాదుల పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని తహసీల్దార్ మునివేలు సూచించారు. బొమ్మనహాల్ తహసిల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఆయన ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో విజయభాస్కర్, ఎంఈఓ మల్లికార్జున, ఐసిడిఎస్ సూపర్వైజర్ శాంత కుమారి పాల్గొన్నారు.

స్మార్ట్ రేషన్ కార్డులతో మెరుగైన సేవలు

విశాలాంధ్ర-రాప్తాడు: లబ్ధిదారులకు మెరుగైన అందించేందుకు కూటమి ప్రభుత్వం సమగ్ర చర్యలు చేపడుతోందని తహశీల్దార్ పి.విజయకుమారి అన్నారు. లబ్ధిదారులకు ప్రభుత్వం చౌక ధరల దుకాణాల్లో బియ్యం, చక్కెర, ఇతర నిత్యావసర సరుకులు పంపిణీ చేసేందుకు ఏపీ ప్రభుత్వం పేదలకు స్మార్ట్ రేషన్ కార్డులు జారీ చేస్తోందన్నారు. సోమవారం సీఎస్డీటీ జ్యోతి రాప్తాడు రేషన్ డీలర్ వరికూటి రవి, అలివేలమ్మ దుకాణంలో సర్పంచ్ సాకే తిరుపాలుతో కలిసి స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. డీలర్ నరేంద్ర, ఫీల్డ్ అసిస్టెంట్ తలారి శివ తదితరులు ఉన్నారు.

ఉరేసుకుని యువకుడు ఆత్మహత్య

విశాలాంధ్ర-యాడికి : మండల కేంద్రంలోని రమణమ్మ కుమారుడు సత్య(23) అనారోగ్య కారణాలతో సోమవారం ఇంట్లోనే ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు, మృతుడి తల్లి రమణమ్మ తెలిపిన వివరాలు యాడికి మండల కేంద్రంలోని నారాయణస్వామి కాలనీకి చెందిన రమణమ్మ కుమారుడు బేల్దారి పని చేసుకుంటూ జీవనం కొనసాగించేవాడు. సత్యకు కడుపునొప్పితో పలుచోట్ల వైద్యం చేయించాడు. సోమవారం కడుపునొప్పి అధికం కావడంతో ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్ కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు.

రేషన్ సక్రమంగా పంపిణీ చేయాలి

విశాలాంధ్ర-ఉరవకొండ : నిత్యావసర సరుకులు సక్రమంగా పంపిణీ చేయాలని ఉరవకొండ తహసిల్దార్ మహబూబ్ బాషా అన్నారు. కార్డుదారులకు ప్రభుత్వం నూతనంగా మంజూరు చేసిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో సోమవారం ఉరవకొండలో నిర్వహించారు. రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావ్ కేశవ్ ఆదేశాలతో స్మార్ట్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నామని, డీలర్లు వాటిని కార్డుదారులకు సక్రమంగా సకాలంలో అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ భోగనగౌడ్, ఇంచార్జ్ ఎంపీడీవో శంకర, మాజీ ఎంపీపీ సుంకమ్మ, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ రాయంపల్లి నాగరాజు, ఆమిద్యాల మారెన్న పాల్గొన్నారు.

స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ ..

విశాలాంధ్ర-యాడికి : మండలంలోని పెద్దపేట గ్రామంలో తహసిల్దార్ ప్రతాప్ రెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాసులు, ఆర్ఐ కిష్టప్ప వీఆర్వో దామోదర్ నాయుడు సోమవారం నూతన స్మార్ట్ రేషన్ కార్డులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. కార్డులలో లబ్ధిదారుల పేర్లు తప్పు దొర్లి ఉంటే, లేదా అందనివారు తహసిల్దార్ కార్యాలయంలో సంప్రదించాలన్నారు

రణభేరిని విజయవంతం చేయండి

విశాలాంధ్ర-డి.హీరేహాళ్ : ఆర్థిక విద్యారంగ సమస్యల పరిష్కారానికి ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ యూటీఎఫ్ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు డి,హీరేహల్ మండల శాఖ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక ఎంఆర్సి, హై స్కూల్స్ ప్రాంగణంలో యుటిఎఫ్ కార్యకర్తలు, నాయకులు , ఉపాధ్యాయిని, ఉపాధ్యాయుల సమక్షంలో ఈనెల 16 నుంచి 19 వరకు అనంతపూర్ జిల్లాలో చేపడుతున్న రణభేరి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అబ్దుల్ మునాఫ్ సహాయ సహకారాలతో రణభేరి పోస్టర్‌ని ఆవిష్కరించారు. డి హీరేహాళ్ మండల్ శాఖ అధ్యక్షులు ఆర్ ,మోహన్ బాబు సహాధ్యక్షులు జిఎస్. హనుమంతప్ప మండల నాయకులు మాట్లాడుతూ 12వ పిఆర్సి కమిషనర్‌ను వెంటనే నియమించాలని పెండింగ్ లో ఉన్న డిఏలను వెంటనే విడుదల చేయాలని, సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ పునరుద్ధరించాలని. బకాయి బడ్డ డిఏ అరియర్స్ ను వెంటనే చెల్లించాలని కోరారు.

అక్రమాలకు అడ్డకట్ట వేసేందుకే..

విశాలాంధ్ర-గుంతకల్లు: స్మార్ట్ రేషన్ కార్డులతో లబ్ధిదారులకు మెరుగైన సేవలందించేందుకు కూటమి ప్రభుత్వం సమగ్ర చర్యలు చేపడుతోందని గుంతకల్ ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి తెలిపారు. తిమ్మాపురం గ్రామంలో స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గుంతకల్ మండల్ ఇన్చార్జ్ గుమ్మనూరు నారాయణ స్వామి హాజరైనారు. గుంతకల్ ఎమ్మార్వో రమాదేవి అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ రేషన్ సరఫరాలో అక్రమాలకు అడ్డుకట్ట వేసేందుకు, ప్రజలకు రేషన్ సరుకులు అందించేందుకు మరింత సౌకర్య వంతంగా ఏపీ ప్రభుత్వం పాత బియ్యం కార్డుల స్థానంలో ఈ స్మార్ట్ రేషన్ కార్డులు జారీ చేసిందన్నారు. చేర్పులు మార్పులు అత్యంత సులభ పద్ధతిలో చేసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి అనంతపురం జిల్లా డాక్టర్ సెల్ డాక్టర్ హిమబిందు, మండల ఇన్చార్జి రామన్న చౌదరి, సర్పంచ్ ఎం నీలమ్మ, బీజేపీ నాయకురాలు వనగుంది విజయలక్ష్మి, సిఎస్డిటి సుబ్బలక్ష్మి, వీఆర్వో సుధాకర్ టీడీపీ సీనియర్ నాయకులు బండారు ఆనంద్, జడ్పిటిసి కదిరప్ప పాల్గొన్నారు.

వాల్మీకి విగ్రహానికి స్థలం కేటాయించండి

విశాలాంధ్ర-కూడేరు: మండల కేంద్రంలో వాల్మీకి మహర్షి విగ్రహాన్ని ప్రతిష్ఠ ఏర్పాటు కొరకు బళ్లారి రోడ్డు జాతీయ రహదారి సింగంపల్లి రోడ్డు ఆర్డిటి హాస్పిటల్ ప్రక్కన స్థలం కేటాయించాలని కూడేరు వాల్మీకి సంఘం నాయకులు సోమవారం డిప్యూటీ తాసిల్దారు ఉదయ భాస్కర్‌కు వినతిపత్రం అందజేశారు, కార్యక్రమంలో వాల్మీకి మహర్షి సంఘం ప్రెసిడెంట్ బాటా వెంకటేష్, వైస్ ప్రెసిడెంట్ రామ్ దుర్గం కిష్టప్ప, స్థానిక ఎంపీటీసీ భర్త తోపుదుర్తి రామాంజనేయులు, అంకె ఎర్రి స్వామి, ఎడమల ఈశ్వరయ్య, ఊరు పసుల నరసింహులు, దాసరి శ్రీరాములు, పాల్గొన్నారు.

వ్యాధి నిరోధక టీకాల యు-విన్ పోర్టల్ విడుదల

విశాలాంధ్ర-అనంతపురం: వ్యాధి నిరోధక టీకాల సులభ విధానం యు- విన్ పోర్టల్ ద్వారా ప్రజలకు అందుబాటులో ఉండేలా ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది ఇందులో భాగంగానే ప్రజలకు అవగాహన కల్పించేందుకు పోస్టర్స్‌ను అందుబాటులోకి తీసుకొచ్చారు ఈ పోస్టర్ లను జిల్లా వైద్య అధికారి డాక్టర్ ఈ బి దేవి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... వ్యాధి నిరోధక టీకాలు వేయడం సులభతరంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం ఈ పోర్టల్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గర్భిణీలు, చిన్న పిల్లలు ఏ వ్యాక్సిన్లను కూడా మిస్ కాకుండా చూసుకోవడం కోసం ఈ విధానం ఉపయోగపడుతుందని తెలిపారు కార్యక్రమంలో జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ యుగంధర్, డియల్‌ఏటిఓ డాక్టర్ అనుపమ జేమ్స్, డా.విష్ణుమూర్తి, డెమో త్యాగరాజు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

ముగిసిన ఎన్‌సీసీ ట్రైనింగ్ క్యాంప్

విశాలాంధ్ర - అనంతపురం రూరల్: కర్నూల్ గ్రూప్ ఆధ్వర్యంలో వన్ ఆంధ్ర మెడికల్ కంపెనీ వారి సహకారంతో కంబైండ్ అన్యువల్ ట్రైనింగ్ క్యాంప్, అనంతపురం లోని బ్రాహ్మణపల్లి లో విజయవంతంగా సోమవారం మూసినట్లు క్యాంపు కమాండెంట్ వివికే చైతన్ రెడ్డి తెలిపారు. పది రోజుల నుండి నుండి ఎన్ సీసీ క్రెడిట్లకు, ఫైరింగ్ డ్రిల్ 108 ట్రాఫిక్ వివిధ అంశాలపై ట్రైనింగ్ ఇచ్చిన్నట్లు తెలిపారు. ఈ క్యాంప్‌లో సాంస్కృతి కార్యక్రమాల్లో, క్రీడల్లో పాల్గొన్న విజేతలకు బహుమతులు ప్రధానం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్సిసి అధికారులు, సుధీర్ గోవిందు నాయుడు శాంతమ్మ, దేవమ్మ, ఆఫీస్ సూపర్డెంట్లు పవన్ కుమార్ ప్రసాద్, పిఏ స్టాప్ రవికుమార్, అప్పారావు, సంజీవ్, రాజేష్, నాయక్ విజయ్ కుమార్, హావల్దార్ రూప రామ్ తదితరులు పాల్గొన్నారు.

దేశ ఖ్యాతిని నలుదిశలా చాటిన మహనీయుడు.. విశ్వేశ్వరయ్య

విశాలాంధ్ర-జేఎన్టియుఏ : దేశ ఖ్యాతిని నలుదిశలా చాటిన మహనీయుడు.. భారత రత్న సర్. మోక్షగుండం విశ్వేశ్వరయ్య అని సూపరింటెండెంట్ ఇంజనీర్ రాయళ్ళ విట్టల్ ప్రసాద్ పేర్కొన్నారు.మిట్స్ (మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సైన్స్) డీమ్డ్ టు బి యూనివర్సిటీ లో సివిల్ ఇంజనీరింగ్ విభాగం అమెరికన్ సొసైటీ ఆఫ్ సివిల్ ఇంజనీర్స్ వారి ఆధ్వర్యంలో ఇంజనీర్స్ డే వేడుకలను సూపరింటెండెంట్ ఇంజనీర్ రాయళ్ళ విట్టల్ ప్రసాద్ (హంద్రీ నీవా సుజల స్రవంతి) కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రామ నాథన్, అడ్వైసర్ ఆర్‌డి డాక్టర్ తులసీరామ్ నాయుడు, సివిల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డా. దీపాంకర్ రాయ్‌లు మోక్షగుండం విశ్వేశ్వరయ్య చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఏయ్ ఆర్.విట్టల్ ప్రసాద్ మాట్లాడుతూ ఇంజినీరింగ్ ప్రతిభతో అసాధారణ విజయం సాధించినవారిలో భారత జాతి గర్వించదగ్గ ముద్దుబిడ్డ మన మోక్ష గుండం విశ్వేశ్వరయ్య అని, ఇంజినీర్‌గా మన దేశ ఖ్యాతిని నలుదిశలా చాటారు అని, ఇంజనీరింగ్ రంగంలో అత్యున్నత శిఖరాలను అధిరోహించి, ప్రపంచ ప్రఖ్యాత నిర్మాణాలను ఆవిష్కరించారు. మార్గదర్శకత్వం లో నిర్మాణాలు నేటికీ అవి చెక్కు చెందలేదని అని, ప్రతి విద్యార్థి ఆయనను ఆదర్శముగా తీసుకోవాలని అన్నారు. సివిల్ ప్రాజెక్టులు కేవలం నిర్మాణాలకే పరిమితం కాకుండా, పర్యావరణ పరిరక్షణ, వనరుల సమర్థ విని యోగం, భవిష్యత్తు తరాల అవసరాలను దృష్టిలో ఉంచు కుని సుస్థిర అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకోవా లన్నారు. కార్యక్రమములో కోఆర్డినేటర్ డాక్టర్ ఠాగూర్ సాయి ప్రియా, విద్యార్థులు అధ్యాపకులు పాల్గొన్నారు.

చదువుతోనే అమ్మాయిల భవిష్యత్తు

విశాలాంధ్ర-కొత్తచెరువు: బాలికల చదువుతూనే భవిష్యత్తుకు భద్రత లభిస్తుందని. పుట్టపర్తి సిడిపిఓ జయంతి, తెలిపారు కొత్తచెరువులోనే బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో మిషన్ శక్తి సంకల్ప, అవేర్నెస్ పై అవగాహన సదస్సు సోమవారం నిర్వహించారు. తల్లి గర్భంలోనే అమ్మాయిలని చంపేస్తున్నారని అలాంటి వాటికి స్వస్తి పలకాలన్నారు. అమ్మాయిల జీవితానికి చదువుతోనే అభివృద్ధి సాధ్యమన్నారు మంచి చెడుల గురించి వారు తెలుసుకోవాలన్నారు. వారి హక్కులు చట్టాలు గురించి అవగాహన కల్పించారు.

అర్జీదారుల సమస్యలు వేగిరం పరిష్కరించండి

జాయింట్ కలెక్టర్ శివ నారాయణన్ శర్మ

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం: సమస్యలు పరిష్కారం కోసం వచ్చే అర్జీదారుడు సంతృప్తిచెందేలా సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలని అన్ని శాఖల అధికారులను జాయింట్ కలెక్టర్ శివ నారాయణన్ శర్మ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్)ప్రజా సమస్యల పరిష్కారకు జేసీతో పాటు అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్, డిఆర్ఓ మలోలా , స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు ఆనంద్, రామకృష్ణారెడ్డి, రామ్మోహన్, మల్లికార్జునుడు, వ్యవసాయశాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ హాజరై ప్రజల నుండి 334 దాకా ఫిర్యాదులను స్వీకరించారు. జేసీ మాట్లాడుతూ ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పారదర్శకంగా విచారణ చేసి నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలని ఆదేశించారు.

ఉత్తమ ఉపాధ్యాయుడికి ఆత్మీయ అభినందన

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉద్దేహాల్ నందు ఆంగ్ల భాష ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న ఆకుల పవన్ కుమార్ గారికి సెప్టెంబర్ 5 ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును స్వీకరించిన సందర్భాన్ని పురస్కరించుకొని సోమవారంఉద్దేహాల్ పాఠశాల ప్రాంగణంలో ఆత్మీయ అభినందన సమావేశాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై ఆదిశేషయ్య అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ 25 సంవత్సరాల తర్వాత ఈ పాఠశాలకు మొట్టమొదటి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు రావడం పాఠశాలకు గ్రామానికి గర్వకారణ మని, ఈ అవార్డు గ్రహీతకు మరింత బాధ్యతను పెంచిందని తెలియ జేశారు. ఈ సన్మాన సమావేశానికి ఎంఈఓ మల్లికార్జున ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగిస్తున్న పవన్ కుమార్‌కి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు రావడం సంతోషదాయకమని కొనియాడారు. భవిష్యత్తులో రాష్ట్రస్థాయి, జాతీయస్థాయి అవార్డులు స్వీకరించాలని ఆకాంక్షించారు. పాఠశాల పూర్వ కమిటీ చైర్మన్ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ మా పాఠశాలకు మంచి ఉపాధ్యాయులు వచ్చారని సంతోషాన్ని వ్యక్తపరిచారు. కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు ఆంజనేయులు, పిఎస్ హెచ్ఎం నాగేంద్ర,కుమార్ పాఠశాల ఉపాధ్యాయ బృందం సుధీర్ కుమార్, నాగరాజు,శంకర్ రెడ్డి, శ్రీదేవి, రషీదా బేగం, కృష్ణవేణి, శ్రీవాణి, హిమబిందు, సునీత, షబానా బేగం, నాగభూషణం సిఆర్పి అమరేష్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

ప్రకృతితోనే మానవ వికాసం సాధ్యం

విశాలాంధ్ర- అనంతపురం: మెడికల్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ అనంతపురం రామచంద్ర మిషన్ సంయుక్త ఆధ్వర్యంలో "మానవ వికాసానికి ప్రకృతితో శృతి కలిగి ఉండడం చాలా అవసరం" అనే అంశం పైన వ్యాసరచన పోటీలను నిర్వహించడం జరిగింది. ప్రతి సంవత్సరం రామచంద్ర మిషన్, కామన్వెల్త్ మరియు యునెస్కో సౌజన్యంతో భారతదేశంలోని అన్ని కళాశాలల విద్యార్థులకు ఒక ఉత్తమ అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించి రాష్ట్రస్థాయిలో దేశ స్థాయిలో అంతర్జాతీయ స్థాయిలో బహుమతులు అందించడం జరుగుతుంది అని, అలా ఈ సంవత్సరం కూడా వైద్య విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగిందని ప్రిన్సిపాల్ తెలిపారు. ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ ఎం విజయశ్రీ మాట్లాడుతూ మానవ వికాసానికి ప్రకృతి ఎంతగానో తోడ్పడుతుందని, అందుకనే ప్రకృతితో శృతి కలిగి ఉండడం చాలా అవసరమని, ప్రకృతిని భావితరాల కోసం కాపాడడం సామాజిక బాధ్యతని సామాజిక బాధ్యత అని తెలిపారు. మా వైద్య కళాశాల విద్యార్థుల సామాజిక దృక్పథం అభినందనీయమని, సామాజిక సేవలో మెడికల్ కళాశాల విద్యార్థులు ఎప్పుడు ముందుంటారని అభినందనలు తెలియజేశారు. వ్యాసరచన పోటీలలో పాల్గొన్న ప్రతి విద్యార్థి జవాబు పత్రాన్ని శ్రీరామచంద్ర మిషన్ కు అందించడం జరుగుతుందని, బహుమతులు వచ్చే నెలలో తెలియజేస్తారని తెలిపార్కు

హార్ట్ ఫుల్ మెడిటేషన్ శిక్షకులు శరీర ధర్మ శాస్త్ర ప్రధాన విభాగాధిపతి ఆచార్య డాక్టర్ సరళ, పీడియాట్రిక్స్ డాక్టర్ శంకర్ నారాయణ లు న్యాయ నిర్ణేతలు గా వ్యవహరించిన ఈ పోటీలలో గెలుపొందిన రేడియాలజీ పి.జీ డాక్టర్ డి రజిత, ఫిజియాలజీ పీజీ డాక్టర్ ఎం రేణుక, వైద్య విద్యార్థులు ఓరుగంటి నిత్యశ్రీ, వాల్మీకి సాయి విష్ణు ప్రియ, శ్రీ సాయి, పి ఆర్ శ్రీ చరిత, హర్ష శ్రీ విష్ణు, ప్రీతం, బృంద రాజ్, కె ఎస్ ముస్కాన్, హిమ వంశీ, రాజశేఖర్ రెడ్డి,లకు ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం విజయశ్రీ, వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ షారోన్ సోనియా, హార్ట్ ఫుల్ నెస్ మెడిటేషన్ శిక్షకులు ఫిజియాలజీ హెచ్ ఓ డి హెచ్ ఓ డి డాక్టర్ సరళ, పీడియాట్రిక్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ శంకరనారాయణ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ సుమన గోపీచంద్, డాక్టర్ ఆదిరెడ్డి పరదేశి నాయుడు లు ప్రశంసా పత్రము మెడల్స్‌తో సత్కరించారు.

హిందీ నేర్చుకుంటే ఉద్యోగ అవకాశాలు

విశాలాంధ్ర-ఉరవకొండ : హిందీ నేర్చుకుంటే దేశంలో అన్ని రంగాలలో ఉద్యోగ అవకాశాలు పొందవచ్చని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి.ఆదినారాయణ అన్నారు. సోమవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల హిందీ విభాగం ఆధ్వర్యంలో హిందీ దివస్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రిన్సిపల్ డి.ఆదినారాయణ మాట్లాడుతూ.. హిందీ భాష ఆవశ్యకతను, హిందీ మాట్లాడే వారు దేశ విదేశాల్లో ఎంతోమంది ఉన్నారని, ప్రపంచంలో ఎక్కువ మాట్లాడే భాషలలో హిందీ భాష మూడవ స్థానంలో ఉన్నదని తెలిపారు. ఇంకా వైస్ ప్రిన్సిపల్ టిఎస్ మస్తానప్ప, ఐక్యు ఎసి కోఆర్డినేటర్ డాక్టర్ కెఎం రాజేష్, తెలుగు అధ్యాపకులు ఎం.పరమేష్ హిందీ భాష గొప్పతనం ఆవశ్యకత వివరించారు. హిందీ అధ్యాపకు రాలు డాక్టర్ జే.కృష్ణవేణి హిందీ రాష్ట్ర భాషగా హిందీ భాష స్థానవం ప్రాముఖ్యతను తెలిపారు. అనంతరం హిందీ నిబంధ రచన, వకృత్వ, క్విజ్ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు సర్టిఫికెట్లు అందజేశారు. హిందీ సబ్జెక్టులో ఎక్కువ మార్కులు సాధించిన సాయికిరణ్‌కు ప్రథమ బహుమతి, ఎం.ఎస్. షాహిదా బేగంకు ద్వితీయ బహుమతి, పి.సౌజన్యకు తృతీయ బహుమతి అందజేశారు.

చంద్రబాబు, లోకేష్ చిత్ర పటాలకు పాలాభిషేకం

విశాలాంధ్ర-కదిరి: మెగా డీఎస్సీ ద్వారా కూటమి ప్రభుత్వం ద్వారా ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ 16,347 పోస్టులు భర్తీ చేయడంతో టిఎన్ఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె పి సల్మాన్ ఖాన్ ఆధ్వర్యంలో డీఎస్సీ అభ్యర్థులు ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ చిత్ర పటాలకుపాలాభిషేకం చేశారు. అనంతరం జిల్లా ప్రధాన కార్యదర్శి కె పి.సల్మాన్ ఖాన్ మాట్లాడుతూ యువగళం పాదయాత్రలో లోకేష్ ఇచ్చిన హామీ ప్రకారం ఏపీ చరిత్రలోనే అతిపెద్ద డీఎస్సీ కేవలం నాలుగు నెలలోనే రికార్డు స్థాయిలో భర్తీ ప్రక్రియ పూర్తి నిరుద్యోగులకు అండగా కూటమి ప్రభుత్వం నిలిచిందన్నారు.చంద్రబాబు నాయుడు 14 ఏళ్లు ముఖ్యమంత్రి హోదాలో దాదాపు 13 డీఎస్సీలు జరిపి 1,80,000 పోస్టులు భర్తీ చేసి చరిత్ర సృష్టించారని గుర్తు చేశారు.కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 3619 మంది కాంటాక్ట్ లెక్చరర్ పోస్టులను పునరుద్ధరణ చేశారని తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలుగు యువత తనకల్లు మండల అధ్యక్షులు కావడి ప్రవీణ్ కుమార్,తెలుగు యువత జిల్లా నాయకుడు ముద్దంశెట్టి శివకుమార్, జిల్లా అధికార ప్రతినిధి రోషన్,అనిల్,మధు, రాజు పాల్గొన్నారు.

సర్వే పనుల నుండి మినహాయించండి

విశాలాంధ్ర-నంబులపూలకుంట : వివిధ సర్వేలు,పంచాయతీ అభివృద్ధి కార్యక్రమాలతో పని ఒత్తిడి ఎక్కువైందని, తాము పని భారం తో శారీరకంగా, మానసికంగా తీవ్ర ఇబ్బంది పడుతున్నామని, తమకు సామూహిక సెలవులు మంజూరు చేయాలని మండల పరిధిలోని 10 సచివాలయాల పంచాయతీ కార్యదర్శులు సోమవారం ఎంపీడీవో పార్థసారథికి వినతి అందజేశారు. గ్రామీణ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు, ఆడిట్, ఐవీఆర్ ఎస్, స్వమిత్వ వంటి వివిధ సర్వేలు, ఎన్నికల పనులు, మదుపు సర్వేలు ఇలా ప్రతి చిన్న పనికి కూడా పంచాయతీ కార్యదర్శులపైనే భారం మోపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మానసిక ఒత్తిడి పెరుగుతోందని, ప్రజా సేవా నాణ్యత దెబ్బతింటోందని, సర్వే పనులకు ఇతర సచివాలయ ఉద్యోగులను భాగస్వామ్యం చేసి తమకు పని భారం తగ్గించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.

పక్షోత్సవ సన్నాహక సమావేశం

విశాలాంధ్ర-హిందూపురం : బీజేపీ పట్టణ అధ్యక్షురాలు 11వ వార్డు కౌన్సిలర్ అంజలి రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు నిర్వహించు సేవా పక్షోత్సవ కార్యక్రమం సన్నాహక సమావేశం సోమవారం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రమేష్‌రెడ్డి, సంపర్క అభియాన్ కన్వీనర్ మేలుకుర్తి హరి, జిల్లా ప్రధాన కార్యదర్శి అమర్ దేవేంద్ర, అసెంబ్లీ కన్వీనర్ ఆదర్శ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సేవా పక్షోత్సవ పట్టణ కన్వీనర్ రవితేజ రెడ్డి మాట్లాడుతూ బీజేపీ రాష్ట్ర శాఖ జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్ పిలుపుమేరకు, సెప్టెంబర్ 17 మన భారతమాత ముద్దుబిడ్డ దేశ ప్రధాని మోడీ పుట్టినరోజును పురస్కరించుకొని ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నామన్నారు.

ప్రైవేట్ మెడికల్ లేబరేటరీ అసోసియేషన్ లోగో ఆవిష్కరణ

విశాలాంధ్ర-ధర్మవరం: మంగళగిరిలోని ఆర్బి కన్వెన్షన్ హాల్‌లో నవ్యాంధ్రప్రదేశ్ ప్రైవేట్ మెడికల్ లాబరేటరీ ప్రొఫెషనల్ అసోసియేషన్ నూతనంగా ఏర్పాటు చేశారు. సినీ ప్రముఖులు డాక్టర్ గౌతమ్ రాజ్ సంఘం సభ్యులు లోగోను ఆవిష్కరించారు. అనంతరం అసోసియేషన్ అధ్యక్షుడిగా టి హరిబాబును ధర్మవరం పట్టణానికి చెందిన వి.దినేష్‌ను రాష్ట్ర సహకార దర్శిగా, రాష్ట్ర ఈసీ నెంబర్‌గా కె.ప్రకాష్, జె రవిని ఎన్నుకున్నారు. అనంతరం మాట్లాడుతూ ప్రతి టెక్నీషియన్‌కి ఇన్సూరెన్స్ భద్రత కల్పించాలని, ఆరోగ్యశ్రీలో భాగస్వామ్యం కల్పిస్తే దాదాపు 20 నుండి 25 వేల ప్రైవేట్ లేబలేటరీ కుటుంబాలకు జీవనో పాధి పొందే అవకాశం ఉంటుందని తెలిపారు.

రేషన్ అక్రమాలకు స్మార్ట్ చెక్..

విశాలాంధ్ర-బొమ్మనహాల్: రేషన్ సరుకుల పంపిణీలో అక్రమా లకు చెక్ పెడుతూ రేషన్ వ్యవస్థను ప్రక్షాళన చేసేలా లబ్ధిదారులకు స్మార్ట్ కార్డులు పంపిణీ చేస్తున్నట్టు తహసీల్దార్ ముని వేలు, సొసైటీ అధ్యక్షుడు కొత్తపల్లి మల్లికార్జున అన్నారు. బొమ్మనహాళ్ తహసిల్దార్ కార్యాలయం ఆవరణలో సోమవారం లబ్ధిదారులకు స్మార్ట్ కార్డులు అందజేశారు. ఈ నెల 31 వరకు గ్రామ సచివాలయ సిబ్బంది లబ్ధిదారులకు నేరుగా పంపిణీ చేస్తారన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో విజయభాస్కర్, టిడిపి సీనియర్ నాయకుడు పయ్యావులఅనిల్, వీఆర్వోలు నరసింహమూర్తి, స్టోర్ డీలర్లు, రెవిన్యూ సిబ్బంది,పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

గాయపడిన కార్యకర్తకు పరామర్శ

విశాలాంధ్ర-యాడికి: రెండు రోజుల క్రితం యాడికి పట్టణానికి చెందిన టిడిపి కార్యకర్త ప్రసాద్ దంపతులు గుత్తి మండలం జక్కల చెరువు వద్ద జరిగిన బైక్ ప్రమాదంలో దంపతులిద్దరూ తీవ్ర గాయాల పాలయ్యారు. ప్రసాద్ కు చేయి, కాలు ఫ్యాక్చర్ అవ్వగా, భార్య సుహాసిని కి వెన్నెముక దెబ్బతినింది. వీరిరువురిని సోమవారం మండల కన్వీనర్ గొర్తి రుద్రమ నాయుడు, మాజీ ఎంపీపీ రంగయ్య, పరిమి చరన్, రవికుమార్ రెడ్డి, సుబ్బా రెడ్డి, మాజీ ఎంపీటీసీ దడియాల ఆదిలు పరామర్శించి పార్టీ అండగా ఉంటుందని వారి కుటుంబానికి భరోసా కల్పించారు.

విద్యుత్ ఉద్యోగులు ఉద్యమ బాట

విశాలాంధ్ర-ఉరవకొండ: తమ సమస్యల పరిష్కారం కోసం విద్యుత్ ఉద్యోగులు ఉద్యమ బాట పట్టారు. అందులో భాగంగా సోమవారం ఉరవకొండలో విద్యుత్ కార్యాలయం ముందు ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. నగదు రహిత వైద్యం అందించాలని, 1999 ఫిబ్రవరి 1 నుంచి 2004 ఆగస్టు 31 మధ్య చేరిన ఉద్యోగులకు పెన్షన్ సదుపాయం కల్పించాలని దళారీ వ్యవస్థను రద్దు చేసి కార్మికులకు నేరుగా వేతనాలు చెల్లించాలన్నారు. మొత్తం 13 రకాల డిమాండ్లను పరిష్కరించాల్సి ఉందని ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడానికి దశల వారి ఉద్యమాలకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. అందులో భాగంగానే ఈ నెల 15,16 తేదీల్లో నల్ల బ్యాడ్జీలు ధరించి విధులు నిర్వహిస్తామని 17, 18 తేదీల్లో భోజన విరామ సమయాల్లో ఆందోళనలు 19, 20 తేదీల్లో రిలే నిరాహార దీక్షలు 22న ర్యాలీగా వెళ్లి జిల్లా కలెక్టర్కు మెమొరాండం సమర్పిస్తామని జేఏసీ నేతలు తెలిపారు.

హిందీపై పట్టు సాధించాలి

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: విద్యార్థులంతా తెలుగుతోపాటు హిందీ భాష పైనా పట్టు సాధించాలని నేమకల్లు జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరెడ్డి అన్నారు. సోమవారంపాఠ శాలలో హిందీ దివస్ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో అత్యధికంగా హిందీ మాట్లాడే వాళ్లే ఉన్నారన్నారు తులసీదాస్ , కబీర్దాస్ ,చేసిన సేవలను గుర్తు చేశారు దేశ నాగరిక భాష కావడంతో 1949 సెప్టెంబర్ 14న అధికారికంగా గుర్తించడం జరిగిందన్నారు.

ఇంటింటికి వెళ్లి ఫీవర్ సర్వే

విశాలాంధ్ర-యాడికి: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో యాడికి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పరమేశ్వర్ ఆధ్వర్యంలో తాడిపత్రి మలేరియా సబ్ యూనిట్ అధికారి చిగురుపాటి శ్రీనివాసులు యాడికి గ్రామంలో ఇంటింటికి వెళ్లి సోమవారం ఫీవర్ సర్వే నిర్వహించారు. డెంగీ మలేరియా టైఫాయిడ్ విష జరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. గ్రామం లో అంటీ లావా మెథడ్స్ నీరు నిల్వ ఉన్న ప్రాంతంలో టీ నో పాస్ స్ప్రే చేయించి ఇండ్లలోని తొట్లను శుభ్రముగా కడుక్కొని ఒక గంట ఆరబెట్టిన తర్వాత నీటితో నింపుకొనవలెనని ప్రజలకు వివరించారు.

స్మార్ట్ రేషన్ కార్డులతో మేలు

విశాలాంధ్ర-శింగనమల: స్మార్ట్ రేషన్ కార్డులతో లబ్ధిదారులకు మెరుగైన సేవలం దించేందుకు కూటమి ప్రభుత్వం సమగ్ర చర్యలు చేపడుతోందని తహశీల్దార్ శేషారెడ్డి తెలిపారు. మండల కేంద్రంలోని మసూద్ వలి స్టోర్ దగ్గర స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ కార్యక్రమంలో సి ఎస్ డి టి చంద్రకళ పాల్గొన్నారు. ఈ సందర్భంగా తహసిల్దార్ శేషారెడ్డి ప్రజలకు రేషన్ సరుకులు అందించేందుకు మరింత సౌకర్య వంతంగా ఏపీ ప్రభుత్వం పాత బియ్యం కార్డుల స్థానంలో ఈ స్మార్ట్ రేషన్ కార్డులు జారీ చేసిందన్నారు. చేర్పులు మార్పులు అత్యంత సులభ పద్ధతిలో చేసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ డెవలప్మెంట్ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ ఆదినారాయణ, వీఆర్వో తాతయ్య, టీడీపీ సీనియర్ నాయకులు మారుతీ నాయుడు, సి, వెంకటేష్, ఆయకట్టు సర్పంచ్ జి.సత్యనారాయణ పాల్గొన్నారు.

క్లాక్ టవర్ పునరుద్ధరణ..

విశాలాంధ్ర-జేఎన్టీయూఏ: జేఎన్టీయూ అనంతపురం ఇంజనీరింగ్ కళాశాల క్లాక్ టవర్ పూర్వ విద్యార్థి 1966 - 1971 బ్యాచ్ ఎమ్ .కృష్ణ ప్రసాద్ నాలుగు లక్షల ఆర్థిక వితరణతో పునరుద్ధరణకు నోచుకున్నది. సోమవారం పునరుద్ధరణ కార్యక్రమాన్ని ఉపకులపతి హెచ్. సుదర్శన్ రావు, రిజిస్ట్రార్ ఎస్‌కృష్ణయ్య,పూర్వ విద్యార్థి చేత ప్రారంభించారు. పాత యంత్రాలతో నడిచే సమయం యంత్రాలను తొలగించి.. డిజిటల్ టెక్నాలజీ తో అనుసంధానం చేశారు. వీసీ , రిజిస్ట్రార్ మాట్లాడుతూ..విద్యార్థుల భవితకు, ప్రణాళిక కార్యచరణకు మార్గ నిర్దేశంగా క్లాక్‌టవర్ నిలుస్తుందని పేర్కొన్నారు.